అమృతాంజనీవారి
శ్యామరమంధు
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యౌషధము

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 248 FOUNDED DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 11-12-1958 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

ప్రభుత్వంచే ధాన్యాల టోకువ్యాపారం ఈ ఏడాదికే వాయిదా

ముంద్రాకు జరిమానా

కేరాలు చేసినట్లు ఒప్పుకొలు

న్యూఢిల్లీ, డిసెంబరు 9: యస్. బి. బ్యాంకు లిమి. కం; యస్. బి. కన్సర్వేషన్ (ప్రయివేటు) లిమి, కం. నిర్వాహకులైన శ్రీ హరిదాసు మూంద్రా, తదితరులకు ఢిల్లీ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు శ్రీ డి. యస్. దాసుంపకి కేసులలో 1956 కంపెనీల చట్టాన్ని ఉల్లంఘించి రు 5785 జరిమానాలు విధించారు.

రైతుకు కనీసధర, వినియోగదారుకు గరిష్ఠధర నిర్ణయానికి సంకల్పం

ప్రస్తుతానికి ఇరవైలక్షల టన్నుల ధాన్యం సేకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 9: ప్రభుత్వపరంగా ఆహారధాన్యాల టోకు వ్యాపారమును ఈ సంవత్సరం పంట సమాప్తాల కాలంనుండి అమలు జరపనక్కరలేదని నిశ్చయమైంది. ఆహారధాన్య వ్యాపారస్థులు, చిల్లర వ్యాపారస్థులు యథాపూర్వం వ్యవహరిస్తూ వుంటారు.

ప్రస్తుతానికి భారత ప్రభుత్వం 20 లక్షల టన్నుల ఆహారధాన్యాలను సేకరించాలని నిశ్చయించారు. నిర్ణీత కంటె రేటింపు సేకరించ లోతుచ్చారు ఈ అదనపు సేకరణద్వారా ధరలను అదుపులో వుంచవచ్చని కేంద్ర ఆహారమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ మొదటినుండి అభిప్రాయపడుతున్నారు.

ఇంకా మాత్రంచెత టోకువ్యాపారం ప్రభుత్వపరంగా జరగాలని జరిగిన నిర్ణయం రూపొయింది దనుకోవటానికి వీలులేదు. వచ్చేవిడాది మధ్యనుంచి అమలు జరపడానికి ఆహారధాన్య టోకు వ్యాపార పథకమును ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఉత్పత్తిదారులకు కనీసధర, వినియోగదారులకు గరిష్ఠ ధర నిర్ణయించాలని ఉద్దేశ్యం. ప్రస్తుతం ధాన్యం సేకరణకు ఎంతఖర్చు అవుతుందో ప్రణాళికలు గుణిస్తున్నారు. అది తెలియగానే టోకు వర్తకులకు చిల్లర వర్తకులకు ఎంతలాభం కలదలో నిర్ణయిస్తారు. ప్రస్తుతం వినియోగదారు ఆహార ధాన్యసేకరణ ధరలను దాదాపు రెట్టింపు చెల్లిస్తున్నారు. వినియోగదారు చెల్లించేధరల సేకరణ ధరకు మధ్య నూటికి 25 శాతంకు మించకూడదని ఇప్పుడు ఆశిస్తున్నారు.

న్యాయశాస్త్రవేత్తల సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 9: భారతీయ న్యాయశాస్త్ర వేత్తల ఆహ్వానంపై అంతర్జాతీయ న్యాయశాస్త్ర వేత్తల సంఘం జనవరి 5 నుంచి 10 వరకు న్యూఢిల్లీలో సమావేశమవుతుంది.

సముద్ర జలాలు అఖాతాలు

భారతదేశ ప్రతిపాదనకు ఆమోదం

విశ్వరాజ్యసమితి, డిసెంబరు 9:—సాంప్రదాయిక మైన సముద్ర జలాలు, అఖాతాలు వ్యాయనిదిపరిపాలన సదస్సు పరిశీలనకు ఇంతో సంతృప్తిగా అనేకానికి మొదలు పడేందుకు వీలు కలగంటూ భారతదేశం చేసిన ప్రతిపాదనను సమితి వ్యాయసంఘం ఆమోదించింది.

అంతర్జాతీయ సముద్ర సరిహద్దుల్ని నిర్ణయించేందుకు మరొకసారి జరిపే సదస్సులో ఏర్పాటుచేయవలసిన సూచనను గత వారంలో ఈ సంఘం ఆమోదించి వుంది.

59 మార్చిలోగా భూసంస్కరణల అమలు

కాంగ్రెస్ ఉపసంఘం నివేదిక

పాట్నా, డిసెంబరు 9: దళారీలు తొలగింపు, కౌలుదారులకు రక్షణ, కౌలుదార్లకు స్వామ్యహక్కు, ఈహక్కు సంక్రమించడానికి గల వ్యవధిలో కౌలుదారు చెల్లించవలసిన వాటా, భవిష్యత్తులోని కమతాలపై గరిష్ఠనిర్ణయాలకు సంబంధించిన శాసనాలు అన్ని రాష్ట్రాలలోను 1959 మార్చి నెలాఖరులోగా పూర్తికావాలని భూసంస్కరణలు, ఆహారోత్పత్తి పరిశీలనకు అఖిలభారత కాంగ్రెస్ సంఘం నియమించిన ఉపసంఘం సిఫార్సుచేసినట్లు తెలుస్తోంది.

ఈ నివేదికను బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం నిన్నరాత్రి వాలుగంటలపాటు చర్చించింది.

ప్రస్తుత కమతాల నిర్ణయం లోపాంశాలు వాయం ఆసిభాజ్యమనీ, ఈ వ్యాయం అందరికీ జరగాలనీ, సామాజిక జీవితంలోనూ, ఆర్థిక రంగంలోను తలెత్తే సర్దుబాటు ఈ న్యాయం మూలదర్శకం కావాలనీ. ఈ న్యాయాన్ని పరిపాలనలోనూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల నిష్పత్తిని చూపరాదనీ ఉపసంఘం అభిప్రాయపడింది. ఇందువల్ల సామాజిక న్యాయాన్ని పట్టగా ఆదాయాలకు కూడా పరిగణించే విధాన్ని పరిశీలించాలని ఈ సంఘం భావించింది. ప్రస్తుత కమతాల పరిమితి నిర్ణయంలో అనిశ్చిత అనేది ఎంత మాత్రం కూడదనీ, ఈ పరిమితి నిర్ణయానికి వెంటనే చర్యలు తీసికోవాలనీ వీరు సిఫార్సు చేశారు.

అయితే ఈ పరిమితి నిర్ణయం వృత్తిదారులైన రైతులకు వ్యవసాయ రంగంలో అత్యవసరమైన సంస్థానం ఏర్పాటు చేసేదిగా ఉండాలని వీరు అన్నారు.

సహకార వ్యవస్థను కూడా ఏర్పాటుచేయాలి

కమతాల నిర్మూలనకు అవసరమైన బిల్లులను రాష్ట్రప్రభుత్వాలు తక్షణమే శాసనసభలలో ప్రతిపాదించాలనీ, పరిమితుల నిర్ణయాన్ని అమలు చేయడానికి కావలసిన పరిపాలనాయంత్రంతో పాటు సహకార వ్యవస్థను కూడా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వాలు పూనుకోవాలనీ వీరు సిఫార్సు చేశారు.

భూసంస్కరణలవిషయంలో అస్థిరతను పూర్తిగా తొలగించడానికీ, వ్యవసాయ దారులలో అనుమానాలను నివృత్తిచేయడానికీ కమతాల ప్రమాణాల నిర్ణయం, అధిక భూమిని స్వాధీనం చేసికోవడం, దీనిని పంచడం మొదలైనవన్నీ మూడు సంవత్సరాలలో పూర్తికావాలన్నారు.

(2-వ పేజీ చూడండి)

రాష్ట్రాల్లో పరిస్థితి స్థిమితపడ్డ తర్వాతే సరిహద్దులపై చర్చలు

అందాకా ఓపికపట్టాలని శాసనసభలో రెవెన్యూ మంత్రి సలహా

హైదరాబాదు, డిసెంబరు 10: సరిహద్దు సమస్యలపై తుది పరిష్కారం గురించి ఇతర రాష్ట్రాలతో ఉత్తరప్రత్యుత్తరాలు జరపడానికి, భాషాధారక రాష్ట్రాలన్నింటిలో పరిస్థితులు స్థిమితపడేదాకా వేచిఉండాలని శాసనసభ ప్రశ్నోత్తర సమయంలో రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు ఆశాభావం వెల్లడించారు.

మేనూరు రాష్ట్రంలోని చించోలీ తాలూకాలో కుందనపల్లి గ్రామం ప్రాంతం నుంచి తెలుగు మాట్లాడేవారే ఉన్నారన్న విషయం ప్రభుత్వానికి తెలుసా? ఇదివరకు ఆ ప్రాంతం మెదక్ జిల్లాలోని జహీరాబాద్ తాలూకాలో ఉన్నదనంటి ప్రభుత్వానికి తెలుసా అని శ్రీ ఎమ్. రాజారెడ్డి ప్రశ్నించారు.

కుందనపల్లి గ్రామం జహీరాబాదు తాలూకాలో ఇదివరకెన్నడూ లేదనీ, అయితే ఆ గ్రామం జనాభాలో నూటికి 80 మంది తెలుగు మాట్లాడేవారు ఉన్నమాట నిజమేనని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు సమాధానం చెప్పారు.

కుందనపల్లి గ్రామమే కాదు, ఆ చుట్టుపక్కలలోని ఇంకా కొన్ని గ్రామాలలోని ప్రజలలో ఎక్కువమందికూడా తెలుగే మాట్లాడుతున్నారనీ, నూటికి ఎనభై మంది తెలుగూ, 15 మంది ఉర్దూ మాట్లాడుతున్నారనీ, కన్నడం మాట్లాడేవారిసంఖ్య నూటికి ఒకటికంటే మించదనీ, ప్రభుత్వదృష్టికి శ్రీ రాజారెడ్డి తీసుకువచ్చారు.

ఆయా సమాచారాలను రెవిన్యూ మంత్రి వ్రాసుకొన్నారు. భాషాధారక రాష్ట్రాలన్నింటిలో పరిస్థితులు స్థిమితపడేవరకు తీసుకుంటేనే ప్రజలు ఈ పని వ్యవస్థ ప్రశాంతంగా తీసుకు పోవాలన్నారు. స్వభాషా బొంబాయి రాష్ట్రం సమస్య ఇంకా అపరిష్కృతంగా ఉన్న సంగతిని ఆ పక్షనేత మంత్రి గుర్తుచేశారు. ఇంకా ఇలా చెప్పారు. "పరిస్థితులు స్థిమితపడిన తరువాతి పరిణామాలు పక్షపాతాల గురించి పరిష్కారం కురించి మేనూరు ప్రభుత్వం ఆంధ్రప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతుంది. కుందనపల్లి గ్రామం సమస్య కూడా అప్పుడు పరిశీలనకు వస్తుంది."

ఆంధ్రలో పరకిమిడి సమస్య సంగతిని ఒకసభ్యుడు ప్రస్తావించి ఈ సమస్యపై ప్రాంతీయ మండలి ద్వారా ఒరిస్సా ప్రభుత్వంతో సమాలోచనలు జరుపుతారా అని అడిగాడు.

పరకిమిడి సమస్యలో ప్రభుత్వం ఆశ్రద్ధగా లేదని రెవెన్యూమంత్రి హామీ ఇచ్చారు. అధికారికంగా ఈ సంగతిని ఒరిస్సా ప్రభుత్వ ప్రతినిధులను కలిసి చూచామనీ అధికారికంగా ఇప్పుడే ప్రస్తావించే వీలులేదనీ రెవెన్యూమంత్రి వివరించారు.

దేశంలోని వివిధ రాష్ట్రాల పరిస్థితులు స్థిమితపడేవరకు ప్రస్తుతానికి భారత ప్రభుత్వం 20 లక్షల టన్నుల ఆహారధాన్యాలను సేకరించాలని నిశ్చయించారు. నిర్ణీత కంటె రేటింపు సేకరించ లోతుచ్చారు ఈ అదనపు సేకరణద్వారా ధరలను అదుపులో వుంచవచ్చని కేంద్ర ఆహారమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ మొదటినుండి అభిప్రాయపడుతున్నారు.

ఇంకా మాత్రంచెత టోకువ్యాపారం ప్రభుత్వపరంగా జరగాలని జరిగిన నిర్ణయం రూపొయింది దనుకోవటానికి వీలులేదు. వచ్చేవిడాది మధ్యనుంచి అమలు జరపడానికి ఆహారధాన్య టోకు వ్యాపార పథకమును ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఉత్పత్తిదారులకు కనీసధర, వినియోగదారులకు గరిష్ఠ ధర నిర్ణయించాలని ఉద్దేశ్యం. ప్రస్తుతం ధాన్యం సేకరణకు ఎంతఖర్చు అవుతుందో ప్రణాళికలు గుణిస్తున్నారు. అది తెలియగానే టోకు వర్తకులకు చిల్లర వర్తకులకు ఎంతలాభం కలదలో నిర్ణయిస్తారు. ప్రస్తుతం వినియోగదారు ఆహార ధాన్యసేకరణ ధరలను దాదాపు రెట్టింపు చెల్లిస్తున్నారు. వినియోగదారు చెల్లించేధరల సేకరణ ధరకు మధ్య నూటికి 25 శాతంకు మించకూడదని ఇప్పుడు ఆశిస్తున్నారు.

రాష్ట్ర వ్యవసాయమంత్రి ప్రకటన

హైదరాబాదు, డిసెంబరు 9: ఆహారధాన్యాల టోకు వాణిజ్యాన్ని తక్షణం తన ఆధీనంలోకి తీసుకు వెళ్ళే ప్రతిపాదనేమీ ప్రభుత్వ పరిశీలనలో లేదని ఇవాళ్ళ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి చెప్పారు. సమస్య ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదనీ కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని కూడా వ్యవసాయాధికారి ప్రశ్నకు సమాధానంగా శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

కొన్ని పంచాయతీల మంచినీటి పథకాలు

శాసనసభలో మంత్రి వివరణ

హైదరాబాదు, డిసెంబరు 10: నిర్మల్, సూర్యాపేట మంచినీటి పథకాలు ప్రభుత్వ ఆదాయాలు అయినవి. నిర్మల్ మంచినీటి పథకానికి రు 6,65,000 సూర్యాపేట పథకానికి రు. 160,000 అవుతుందని అంచనా. ఈ పథకాలకు సహాయంగా ఇచ్చేందుకు ప్రభుత్వం దగ్గర డబ్బు విడులబాటు లేనందున స్వయంపోషకంగా మంచినీటి పథకాలు. మరికొన్ని కొలువుల నిర్మాణం పథకాలను స్థానిక సంస్థలే అమలు జరిపడానికి అనుగుణంగా తన విధానాన్ని ప్రభుత్వం 1956-57 లో మార్చిందని శ్రీ పి. నరసింహారెడ్డి ప్రశ్నకు పరిపాలనా శాఖ మంత్రి శ్రీ సంజీవయ్య సమాధానం చెప్పారు. మంచినీటిపథకాలు మరికొన్ని కొలువుల నిర్మాణం పథకాలకు అప్పు, సహాయం ఇవ్వబడినదిగా మాచర్ల పంచాయతీ కోర్డు చేసిన విజ్ఞప్తిని 1958-60 లో పరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పలమేరు పంచాయతీ మంచినీటిపథకం దర్యాప్తు సంగతి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఆలంపూరు మంచినీటి పథకం దర్యాప్తు జరుగుతున్నదనీ ప్రాథమికంగా త్వరలో అమలు జరుగుతుందని మంత్రి వివరించారు.

ప్రయ్యూగు చక్కెరఫ్యాక్టరీ బకాయి

1956-57 లో సరఫరాచేసిన చెరకు తాలూకు 11.5 లక్షలు ఉత్పత్తిదారులకు ప్రయ్యూగు చక్కెరఫ్యాక్టరీ యజమానులు ఇంకా చెల్లించవలసి ఉన్నది. ఆ ఋతువులో బొత్తిగా గిట్టుబాటుగా లేదని చక్కెరఫ్యాక్టరీ యజమానులు అన్నారు. 'సహకార' సూత్రాన్ని అనుసరించి ఆధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి లేదా శ్రీ నల్లంకి నరసింహులు ప్రశ్నలకు సమాధానంగా వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి చెప్పారు.

సుప్రీమా భారతదేశపు ప్రయాణం

అక్రా, డిసెంబరు 9. భారతదేశంలో పర్యటించే నిమిత్తం ఘనా ప్రధాన మంత్రి శ్రీ క్వామేన్క్రుమా డిసెంబరు 20 న బయలుదేరుతున్నారు. ఆయన 15 రోజులపాటు భారతదేశంలో పర్యటిస్తారు.

విద్యార్థుల్లో క్రమశిక్షణ రాహిత్యానికి కారణం ఉపాధ్యాయులే

ప్రధాని శ్రీ నెహ్రూ భావం

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: విద్యార్థులను స్నేహపూర్వకంగా ఉపాధ్యాయులు అదుపులోనికి తీసుకురాలేకపోవడమే విద్యార్థులలో క్రమశిక్షణరాహిత్యానికి ప్రధాన కారణమని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ చెప్పారు.

జాతీయ ప్రణాళికకు విద్యా పథకం ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ పైవిధంగా అన్నారు. వివిధరాష్ట్రాలనుండి వచ్చిన ప్రతినిధులు ఈ శిక్షణపొందుతున్నారు.

అధ్యాపకులకు తగిన శిక్షణ అవసరాన్ని గురించి ప్రధానమంత్రి ప్రసంగించారు. పుస్తకాలు రాసి అరగతుల (రిఫెరెన్స్) ద్వారానూ, పనిచేతలద్వారానూ ఉపాధ్యాయులకు శాశ్వత శిక్షణ ఉండాలన్నారు.

పిల్లల మానసికాభివృద్ధికి ప్రాతిపదిక విద్య ప్రధానమన్నారు. పాఠశాలలకు అమిత ఖర్చుతో పెద్ద భవనాలకు ప్రాధాన్యం ఇవ్వటం లేదనీ, అధ్యాపకులు విద్యార్థులే ముఖ్యులనీ స్పష్టంచేశారు. అధికవ్యయంతో భవనాలను నిర్మించడానికి మారుగా మన పరిమితి ఆదాయాన్ని అధ్యాపకుల జీతాలను పెంచడానికి వినియోగించాలని శ్రీ నెహ్రూ సూచించారు.

ఐక్యసిద్ధాంతం: లెబనాన్ తిరస్కృతి

బెయిరూట్, డిసెంబరు 9: పశ్చిమాసియాలో అమెరికా ప్రవేశానికి వీలుగా ఐసెన్‌హోవర్ ప్రకటించిన పరిష్కార సమాధాన సిద్ధాంతాన్ని లెబనాన్ ప్రధానమంత్రి శ్రీ రషీద్ కరామ్ తిరస్కరించినట్లు అరబ్ వర్గాలు తెలియజేస్తాయి.

అమెరికా విదేశాంగశాఖ, పశ్చిమాసియా విభాగం ఉపకార్యదర్శి శ్రీ విలియం లాంగ్లీ ఇన్నాళ్ళుగా అరబ్బులతో శ్రీ కరామీ మాటలాడారు. అతిత్వరలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, "లెబనాన్‌కు సంబంధించినంతవరకు ఈ ఐక్య సిద్ధాంతం గోలవుంటుంది" అన్నారు.

లెబనాన్ పూర్వపు అధ్యక్షుడు శ్రీ కమిల్ చామూన్, ఈ ఐసెన్‌హోవర్ సిద్ధాంతాన్ని బలపరిచారు.

ఆయుర్వేద ప్రవీణ పట్టభద్ర సంఘపు వార్షిక సమావేశం డిసెంబరు 14 న విజయవాడలోని శ్రీ రామమోహన్ ఆయుర్వేదకళాశాలలో జరుగుతుంది.



గంటల పంచాంగం

విలంబనామ సం॥ మార్గశిర మాస ప్రతి 1958 సం॥ డిసెంబరు 11 గురువారం తిథి ప్రతి 10-0 క్రోధి 7-14 మూల రా 5-14 వర్జ్యం 14-54 ల 16-28వ. క్షయం రా 3-46 ల 5-14 వ. తిథి ద్వితీయ డిసెంబరు 12 శుక్రవారం తిథి ద్వితీయ 17-53 ప్రాణ రా 8-43 వర్జ్యం 14-14 ల 15-44 వ.



ఆంధ్రపత్రిక

ఒకరోజుకు మించకుండా
పరవళ్ళు త్రొక్కుచున్నను తన మనంబున కగు బా
ధలకు వగచి వీడుకుడి
కరాయణము పరమదుఃఖకరమగు శెల్లన్
(మహాభారతము)

విలంబనామ సం॥ మార్గశిర మాస ప్రతి
గురు వారం

స్థానిక స్వపరిపాలన

శ్రీ బల్వంతరాయ్ మెహతా సంఘం ప్రతిపాదనల ప్రకారం జిల్లాబోర్డులను రద్దుచేసి, జిల్లా పరిషత్తులను నిర్వాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినది. ఆ నిర్ణయానుసారం రాష్ట్ర శాసనసభలో ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ వి. బి. రాజు బిల్లును ప్రతిపాదించారు. ఈ బిల్లు ప్రకారం జిల్లాపరిషత్తులు ఏర్పడితే స్థానిక సంస్థల్లో ద్వంద్వపరిపాలన అంతమొందుతుందని శ్రీ రాజు అన్నారు. బిల్లును పరిశీలించిన కాంగ్రెసుపక్షం సభ్యులు మాత్రం స్థానికసంస్థల్లో ప్రజాస్వామికం అంతరిస్తుందని భావించారు. ఏ పేరులో అయినప్పటికీ జిల్లాకాక "అపకారి" మండలి వుండాలనే విషయంలో భిన్నాభిప్రాయాలు లేవు. ఇంతవరకూ ఉన్న జిల్లాబోర్డులు అపకృప్రాయంగాను, లోపరహితంగాను ఉన్నవని ఎవరూ వాదించడంలేదు. సంస్కరణ అవసరమని అందరూ అంగీకరించారు. శ్రీ బల్వంతరాయ్ సంఘం సూచించిన సంస్కరణలు అధికార వికేంద్రీకరణ లక్ష్యాన్ని సాధించడానికి ఎంతవరకు తోడ్పడగలవు అన్న ప్రశ్నకు జిల్లాపరిషత్తుల నిర్వాణ పద్ధతి మాత్రమే సమాధానం ఇవ్వగలదు.

మంత్రి శ్రీ వి. బి. రాజు బిల్లును సమర్థిస్తూ "ఈ ఏర్పాటు కేంద్రీకరణకు, విశేంద్రీకరణకు మధ్యస్థంగా వుంటుంది" అని చెప్పారు. జిల్లా పరిషత్తులు ఏర్పడ్డంతో పరిపాలనావ్యవస్థలో నూతన అధ్యాయం ప్రారంభమౌతుందని ప్రకటించారు. జిల్లాపరిషత్తులు అజమాయిషీ చేసే పథకాలు సంఖ్యలు మాత్రమే వుంటవి. పెనుకటి తాలూకాబోర్డులను పునరుద్ధరించకపోయినా మండల స్థాయిలో పంచాయితీ సమితి ఏర్పడాలని శ్రీ బల్వంతరాయ్ మెహతా సంఘం సూచించినది. ఈ సంఘం గ్రామ పంచాయితీలకు, మండల పంచాయితీ సమితికి ఎక్కువ అధికారం వుండాలని సూచించినది. కనుక జిల్లాపరిషత్తులు కేవలం సలహా, అజమాయిషీ సంస్థలుగానే వుండాలి. జిల్లాపరిషత్తులకు జిల్లా కలెక్టర్లను అధ్యక్షులుగా చేయడంవల్ల ఈ పరిషత్తులు పూర్తిగా అనధికార సంస్థలుగా వుండవు. అధికారులకు, అనధికారులకు నిన్నిహిత సంబంధాలు ఏర్పడ్డానికి ఇంతకంటే ప్రధానమైన మార్గాలు లేకపోలేదు.

ప్రజాస్వామిక పరిపాలనా వ్యవస్థకు స్థానిక స్వపరిపాలన ప్రాతిపదిక అని, పై స్థాయిలో ప్రజాస్వామికం ఫలప్రదంకావాలంటే, క్రిందినుంచి ప్రజాస్వామికబునాదులపై ప్రజాస్వామిక వ్యవస్థ నిర్మాణం జరగాలని ప్రధానమంత్రి పదిసంవత్సరాల క్రితం రాష్ట్ర స్థానిక స్వపరిపాలనా మంత్రుల సభను ప్రారంభిస్తూ హెచ్చరించారు. గ్రామ పంచాయితీల, మండల సమితుల, జిల్లాపరిషత్తుల నిర్మాణం ఈ దృష్టితోనే జరగాలి. ఈ సందర్భంలో అఖిల భారత కాంగ్రెసు సంఘం ఏర్పాటుచేసిన గ్రామ పంచాయితీ సంఘం పెల్లడించిన అభిప్రాయాలను గమనించడం అవసరం. "అతిప్రాచీనమైన గ్రామ పంచాయితీల సంప్రదాయాలను నిర్మూలించి, ఆ పంచాయితీలస్థానే వారి అధికారులను ప్రతిష్ఠించడంద్వారా బ్రిటిష్ పాలకులు ఈ దేశానికి మహాపచారం చేశారు." దేశ పరిపాలన భారతీయులపరమైనప్పటికినీ స్థానిక స్వపరిపాలన సంస్థల్లో అధికారులను ప్రవేశపెట్టడం అంత హర్షణీయం గాదు. స్థానికసంస్థల పునర్నిర్మాణం, పునర్వ్యవస్థీకరణ అవసరమే. ఈ కార్యక్రమం ప్రజాస్వామిక సిద్ధాంతాలకు, సూత్రాలకు బద్ధమై జరగాలి.

ఇండొనీషియాలో సుమతారాజ్యం

విద్రోహుల ఆలోచనలు

జకార్తా, డిసెంబరు 9: ఇండొనీషియా తిరుగుబాటుదారు "సుమత్రా రాజ్యాన్ని" స్థాపించాలని చూస్తున్నట్టు సైనికాధికారులు బహిరంగ చేస్తున్నారు.

సైన్యంపై ఎదురు తిరిగిన కొంతమంది ఉద్యోగులు జాయిల్ ఇస్లాం విద్రోహులు ఈ రాజ్యాన్ని ఇలపరుస్తున్నట్టు తెలుస్తోంది.

డిసెంబరు 15వ ఈ ప్రకటన జరగవచ్చునని అంటున్నారు.

కేరళ రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికలు

ప్రభుత్వ ప్రయత్నాల ప్రతిఘటనకు సంఘం

కేరళ, డిసెంబరు 9: కేరళ రాష్ట్రంలో మునిసిపల్ ఓటరు జాబితా పద్ధతి మార్పు చెయ్యడానికి జరుగుతున్న ప్రయత్నాలను ప్రతిఘటించడానికి పక్షిణ ఆఫ్రికా సుప్రీం కోర్టు మాజీ ప్రధానన్యాయమూర్తితో సమరిమ్మగురు పార్లమెంటు సభ్యులతో ఒక సంఘం నిర్వడింది.

రంగనాథులకు సంబంధించి, ఈ ఎన్నికలలోవున్న సాంకేతికతలను తొలగించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. దీన్ని ప్రతిఘటించడానికి ఈ సంఘం పెద్దఉద్యమాన్ని లేవదీయాలని పంథాలో వుంది.

రాష్ట్రపతికి మలయా రాజు బహుమతి

రాజుకు రాష్ట్రపతి ఉపదేశ

కౌలాలంపూర్, డిసెంబరు 9: రాష్ట్రపతి మలయాసుంచి ఇండొనీషియాకు బయలుదేరే ముందు మలయా రాజు ఆయనకు కొన్ని బహుమతులు ఇచ్చారు. రాష్ట్రపతి కూడా అట్లాగే మలయా రాజుకు బహుమతులిచ్చారు.

మలయా రాజుకు రాష్ట్రపతి ఒక దంతపు చేతి కర్ర, కొన్ని రబ్బరు పనిముట్టు సంగల బండిగన్నును, ఒక బాటాను, 30 పుస్తకాలను బహూకరించారు. ఈ 30 పుస్తకాలలో రెండు రాష్ట్రపతి స్వయంగా వ్రాసిన పుస్తకాలు వున్నాయి.

మలయా రాజు రాష్ట్రపతికి, ఒక కొయ్యపెట్టెను ఇచ్చారు. ఈ పెట్టె మేలిరకపు మలయా కలపతో చేయబడింది. ఎత్తు 15 అంగుళాలు పొడుగు 26 అంగుళాలు వెడల్పు గూడా అంతే. ఇందులో ఒక బండిపెట్టె, రేయాకు పెట్టు ఏర్పాటై వున్నారు. ఈ పెట్టె మీద, ఇందులో వున్న వస్తువుల మీద మలయా రాజచిహ్నం, బండితో చెక్కబడి, పొదగబడివుంది.

వీరస్మారక సమాధిపై రాష్ట్రపతి పూలదండ

జకార్తా, డిసెంబరు 9: ఇండొనీషియా స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు త్యజించిన వీరస్మారక సమాధిపై రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రబాబు నేడు పూలదండలు వేశారు.

పంచాయతీ సమితులకు జిల్లా పరిషత్తులకు ఎన్నికలు

దామాషా పద్ధతిన జరపాలని సుందరయ్య సూచన: బిల్లుపై శాసనసభలో చర్చ

హైదరాబాద్, డిసెంబరు 9: పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు ఎన్నికలను, దామాషా పద్ధతిన జరపాలని ప్రతిపక్షనాయకుడు శ్రీపుచ్చలపల్లిసుందరయ్య సూచించారు.

ప్రణాళికలమంత్రి శ్రీ వి. బి. రాజు ప్రతిపాదించిన జిల్లా పరిషత్తుల బిల్లుపై ఇవాళ ఉదయం ఆసంపూర్తిగా జరిగిన చర్చలో ప్రతిపక్ష నాయకుడు ఈ బిల్లు వలన ప్రజాస్వామ్యం దెబ్బతింటుందని చెప్పారు.

నేటి చర్చలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య, జాతీయపక్షం సభ్యుడు శ్రీ పి. యస్. అప్పారావు, కాంగ్రెసు సభ్యుడు శ్రీ పోతుల గున్నయ్య పాల్గొన్నారు. శ్రీ గున్నయ్య మాట్లాడుతూవుండగా ఉపసభాపతి శ్రీ కొండా లక్ష్మణ్ సభను వాయిదా వేశారు.

శ్రీ సుందరయ్య చర్చ ఉపన్యాసంలో స్థానికంగా బిల్లును విమర్శించి అనేక సూచనలు చేశారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు: "సమితులు పరిషత్తులు బడ్జెటులను అభివృద్ధి మండలి ఉద్యోగిగానీ, కలెక్టరుగానీ ఆమోదించాలనే నిబంధన అధికార వికేంద్రీకరణ సూత్రానికి అనుగుణంగా లేదు. ప్రస్తుతపు జిల్లాబోర్డు అధ్యక్షులకు వున్న అధికారాలన్నింటిని ఈ సమితులకు, జిల్లా పరిషత్తులకు వుండవు. కొన్ని సందర్భాలలో ప్రభుత్వ పథకాలు అధికారాన్ని మండల అభివృద్ధి ఉద్యోగికి ఇవ్వటంకూడా వికేంద్రీకరణ విధానమునకు తిరిగినటుగానే లేదు. సమితి క్రింద అనేక పంచాయితీలుంటాయి. మండలాభివృద్ధి ఉద్యోగి వాటి అన్నింటిని పరిశీలించటం ఆదరణసాధ్యం కాదు. అందువలన పని ఆలస్యం అవటం తప్పనిసరే మీ లేదు. ఒక సమితిక్రింద యాభై పంచాయితీలు ఉన్నాయనుకోండి. వాని బడ్జెటులు పరిశీలనకు మండలాభివృద్ధి ఉద్యోగికి సంవత్సరం అంతా పడిపోతుంది.

ఎన్నికల పద్ధతి

సమితులు, జిల్లా పరిషత్తులకు ఎన్నికలను దామాషాపద్ధతిని జరపాలి. సాధారణ మెజారిటీ పద్ధతి ఎన్నికలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అభివృద్ధికి అనుకూలంగా వుండవు. ఈ విధంగా సమరించి పంచాయితీలకు ఎన్నికలు జరుగుతాయి. పంచాయితీలు సమితులను ఎన్నుకుంటాయి. సమితులు స్థానాలను సంఘాలను ఎన్నుకుంటాయి. ఈ పద్ధతిలో పద్ధతిన ఎన్నికలు జరుగుతాయి. దామాషా పద్ధతిన ఎన్నికలు జరిగితే ప్రజాభిరుచులకంగల రాజకీయ పక్షాలన్నింటికి సమితులలోనూ, స్థాయి సంఘాలలోనూ స్థానం లభిస్తుంది: కేవలం ఒక్క మెజారిటీ పార్టీకుమాత్రం స్థానం వుంటుంది. ఇది విలంకాకపోతే సమితులకు కూడా ప్రత్యక్ష ఎన్నికలు జరపాలి.

సమితి అధ్యక్షులే అన్ని స్థాయి సంఘాలకు అధ్యక్షులుగా వుండటం కూడా బాగాలేదు. కేవలం సభ్యులే సంఘాలకు వుండే జిల్లా పరిషత్తులలో సభ్యులను, పార్లమెంటుసభ్యులను నియమించినందువలన ప్రయోజనం ఏమీ లేదు. శాసనసభా సభ్యులు ఎవరైనా కూడవచ్చే జిల్లా పరిషత్తులు స్వతంత్రసంస్థలని చెప్పి సమితులు, పరిషత్తులకు నూతనలు పంపటం సిందని తప్పుకుండా సలహా ఇస్తారు. అంతేకాక సభ్యులు అభివృద్ధిమండలి ఉద్యోగిచుటూ తిరగవలసివస్తుంది.

ఇది పరిపాటనటుగా సమితులను, పరిషత్తులను రద్దుచేసే అధికారం ప్రభుత్వానికి వుంచుకున్నారు. సమితి అధ్యక్షుని ఎన్నికకు సాధారణ మెజారిటీ పరిపాటుంది. కాని అవిశ్వాస తీర్మానం ద్వారా వారిని తొలగించటానికి మాత్రం 60% మెజారిటీ ఉండాలి. ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా ప్రభుత్వం ఈ సంస్థల అధ్యక్షులను నుస్థిరంగా ఉంచాలని చూస్తున్నారు. రాజ్యాంగాన్ని మార్చే అధికారం ఈ సభకు లేదనుకోండి. అదే ఉన్నటయితే అవిశ్వాసప్రకటనకు 60% మెజారిటీ ఉండాలని రాజ్యాంగబద్ధం చేసి వుండేవారు.

మంత్రుల వేతనాలు తగ్గించేయోచనలేదు

ముఖ్యమంత్రి సమాధానం

హైదరాబాద్, డిసెంబరు 9: సుంకాలు పన్నులపాలను తగ్గించే ప్రతిపాదనేమీ పరిశీలనలో లేదని శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవాళ్ళ చెప్పారు.

శాసనసభ ఉపసభాపతి పదవికానికి సమానమైన పెలపదవులు, భత్యాలు ప్రతిపక్ష నాయకునికి ఇవ్వడానికి బిలుగా కాకపోవచేసే ఉద్దేశం ప్రస్తుతానికి లేదని శ్రీ ఎస్. కాశీరెడ్డి ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి చెప్పారు.

కర్నూలుజిల్లా విభజన ప్రస్తుతం వాయిదా

కర్నూలు జిల్లాను రెండుగా విభజించవలసినదిగా కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తులు వచ్చినవి. ఈ సమస్యను ప్రభుత్వం వివరంగా పరిశీలించి, రాష్ట్రం అంతటా అభివృద్ధి కేంద్రాలు ఏర్పడేవరకూ ఈ సమస్యను వాయిదా వెయ్యాలని నిర్ణయించింది. ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చెయ్యడానికి రు 8 కోటు ఖర్చవుతుందని నేడు ప్రశ్నకు సమాధానంగా రెవన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు చెప్పారు.

పోచంపల్లిలో సుద్యనిషేధం

భూదాన యజ్ఞోద్యమం జన్మస్థలమైన పోచంపల్లిలో సుద్యనిషేధ విధానాన్ని రద్దుచేయరాదని ప్రభుత్వం నిర్ణయించిందని శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో రెవన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు ఇవాళ్ళ చెప్పారు.

పోచంపల్లిలో సుద్యనిషేధ విధానాన్ని అమలుజరపవద్దంటూ ఈ సంవత్సరం ప్రారంభంలో ఆగ్రామంలోని గీతపనివారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భూదాన యజ్ఞోద్యమం జన్మస్థలమైనందున పోచంపల్లికి చేరిన అంతిమ ప్రాముఖ్యం వచ్చిందికనుక గీతపనివారి విజ్ఞప్తులను ప్రభుత్వం తోసేసింది.

న్యూఢిల్లీ, డిసెంబరు 9: అఖిలభారత జనసంఘ అధ్యక్షులంగా వాజపేయిగారు తిరిగి ఆచార్య శ్రీ దీప్తప్రసాద్ ఘోష్ ఎన్నికైనట్టు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. డిసెంబరులో ఈనెల 26, 27, 28లలో జరుగనున్న జనసంఘ వార్షిక సమావేశాలకు వీరు అధ్యక్షత వహిస్తారు.

చార్టర్డ్ అక్కౌంటెంట్ల బిల్లు

రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 9: ప్రస్తుతం ఉన్న చట్టంలో లోపాలుసవరిస్తూ, వృత్తిలో ఉన్నవారు అనర్హులు పాల్పడకుండా తగు కట్టుదిట్టాలు చేసేందుకు బిలుకలిగించే చార్టర్డ్ అక్కౌంటెంట్ బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది. వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి శ్రీ పశేకి చంద్ర బిల్లును కొంతవారీగా చర్చకు ప్రవేశపెడుతూ కొన్ని సవరణలు ప్రతిపాదించారు. సభ్యులుకూడా కొన్ని సవరణలను సూచించారు. వీటిల్లో కొన్నిటిని ఆమోదించారు.

ఇదే మొట్టమొదటగా ఉన్న కాస్ట్ అండ్ వర్క్స్ అక్కౌంటెంట్స్ బిల్లును కూడా చర్చించారు. కాస్ట్ అకౌంటెంట్ల స్వతంత్ర సంస్థ కొనసాగేటట్లు ఏర్పాటు చేయ వానికి ఈ బిల్లు అధికారమిస్తుంది. ప్రభుత్వ పర్యవేక్షణలో ఈ వృత్తిలోనున్న వారు తమ భాధ్యత తెలిసి నిర్వర్తించవలసినదే శ్రీ పశేకి చంద్ర బిల్లును ప్రవేశపెడుతూ వివరించారు.

మంత్రుల వేతనాలు తగ్గించేయోచనలేదు

ముఖ్యమంత్రి సమాధానం

హైదరాబాద్, డిసెంబరు 9: సుంకాలు పన్నులపాలను తగ్గించే ప్రతిపాదనేమీ పరిశీలనలో లేదని శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవాళ్ళ చెప్పారు.

శాసనసభ ఉపసభాపతి పదవికానికి సమానమైన పెలపదవులు, భత్యాలు ప్రతిపక్ష నాయకునికి ఇవ్వడానికి బిలుగా కాకపోవచేసే ఉద్దేశం ప్రస్తుతానికి లేదని శ్రీ ఎస్. కాశీరెడ్డి ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి చెప్పారు.

కర్నూలుజిల్లా విభజన ప్రస్తుతం వాయిదా

కర్నూలు జిల్లాను రెండుగా విభజించవలసినదిగా కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తులు వచ్చినవి. ఈ సమస్యను ప్రభుత్వం వివరంగా పరిశీలించి, రాష్ట్రం అంతటా అభివృద్ధి కేంద్రాలు ఏర్పడేవరకూ ఈ సమస్యను వాయిదా వెయ్యాలని నిర్ణయించింది. ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చెయ్యడానికి రు 8 కోటు ఖర్చవుతుందని నేడు ప్రశ్నకు సమాధానంగా రెవన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు చెప్పారు.

పోచంపల్లిలో సుద్యనిషేధం

భూదాన యజ్ఞోద్యమం జన్మస్థలమైన పోచంపల్లిలో సుద్యనిషేధ విధానాన్ని రద్దుచేయరాదని ప్రభుత్వం నిర్ణయించిందని శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో రెవన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు ఇవాళ్ళ చెప్పారు.

పోచంపల్లిలో సుద్యనిషేధ విధానాన్ని అమలుజరపవద్దంటూ ఈ సంవత్సరం ప్రారంభంలో ఆగ్రామంలోని గీతపనివారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భూదాన యజ్ఞోద్యమం జన్మస్థలమైనందున పోచంపల్లికి చేరిన అంతిమ ప్రాముఖ్యం వచ్చిందికనుక గీతపనివారి విజ్ఞప్తులను ప్రభుత్వం తోసేసింది.

న్యూఢిల్లీ, డిసెంబరు 9: అఖిలభారత జనసంఘ అధ్యక్షులంగా వాజపేయిగారు తిరిగి ఆచార్య శ్రీ దీప్తప్రసాద్ ఘోష్ ఎన్నికైనట్టు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. డిసెంబరులో ఈనెల 26, 27, 28లలో జరుగనున్న జనసంఘ వార్షిక సమావేశాలకు వీరు అధ్యక్షత వహిస్తారు.

తూర్పు సరిహద్దున పాకిస్తాన్ చర్యలు కొట్టిపాటి దురాక్రమణే — నెహ్రూ ప్రకటన

అక్కడి మన ప్రజలకు ఆయుధాలు ఇచ్చి లాభంలేదని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 10: భారతదేశం తూర్పుసరిహద్దుల్లో పాకిస్తాన్ సాగిస్తున్న చర్యలు నిజంగా సన్నబారు దురాక్రమణతో సమానమేనని, అయితే వారు ఎందుకు ఈవని చేస్తున్నారో తనకు ఇంకా అర్థంకాలేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు పత్రికావిలేఖరులతో గోష్ఠిలో చెప్పారు.

బహుశా ఈ పనులు వాళ్లు, తమ ప్రాగల్భ్యం ఇంతటిది అని చూపించడానికి చేస్తున్నట్లు కన్పిస్తుంది అన్నారు.

భారతదేశం పాకిస్తాన్ సరిహద్దుల్లో చేయగలిగినన్ని బందోబస్తులు చేశామని, అయినా ప్రతి అంగుళం నేలను రక్షించడం మాత్రం సాధ్యపడేటట్టు కనబడదని శ్రీ నెహ్రూ చెప్పారు. ఈ సరిహద్దు ప్రాంతాలల్లో జనానికి ఆయుధాలు ఇస్తే పరిపోతుందేమో అన్న సూచనను ఆయన తిరస్కరించారు. "ఈ సరిహద్దుల్లోవుండేవారిలో చాలామంది పల్లెటూళ్లు. వారికి ఆయుధాలపంగతి తెలియదు. అందువల్ల ఆయుధాలను తీసుకువెళ్ళి వారి చేతుల్లో పెడితే, వాటిని అవతలివాళ్ళు ఎత్తుకు పోవచ్చు" అన్నారు.

ఈసందర్భంలో శ్రీ నెహ్రూ, "నెహ్రూ సూత్ర" ఒప్పందాన్ని ఏమర్చారు. ఈ ఒప్పందంవల్ల పాకిస్తానుకు 11 వేల ఎకరాలు కూచ్‌బీహార్ ప్రాంతంనుంచి లాభిస్తున్నాయని, ఇరక్రాత మరో కొన్ని పదరభూములు కలుగుతాయని పాకిస్తానుకు పోతోందని అన్నారు. తక్కిన అన్ని సందర్భాలలోను లాభం భారతదేశానికే నని చెప్పారు.

పశ్చిమ సరిహద్దులు

భారతదేశం పశ్చిమ సరిహద్దులో జరుగుతున్న సంఘటనలను సూచిస్తూ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఇలా చెప్పారు: ఈ సరిహద్దులో రెండు రకాలుగా ఈ సంఘటనలు జరుగుతున్నాయి. (1) చిన్నచిన్న తుపాకులను గురించి మొదటిరకం తగాదా పడుతోంది (2) రెండోరకం సంఘటనలు రకం రాజస్థాన్‌కు సంబంధించినవి. ఇక్కడ పాకిస్తానీయులు దొంగలు మూటాల్లాగా వచ్చి పశువులను ఎత్తుకుపోతూ వుంటారు.

అయితే కొన్నిచోట్లగా ఈ ప్రాంతంలో సంఘటనలు ముమ్మరంగా సాగడంలేదు.

సైనిక నియంత్రత్వం, పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానాల సమీక్షపై భారతదేశానికి విశ్వాసం ఉన్నదనీ, ఈ రెండు దేశాలు కామన్వెల్త్‌లో ఎందుకుండకూడదో తెలియడం లేదనీ ఈమధ్య ఢిల్లీలో బ్రిటిష్ కాయబారి మాక్‌మిలన్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: "పార్లమెంటరీ ప్రభుత్వాల స్థానంలో సైనికపాలన ఏర్పడుతున్నందుకు ప్రజాస్వామ్యంలో విశ్వాసంగలవారు ఆందోళన చెందడానికి మరొకటి కారణం ఆ పరిణామానికి సంతోషించాడు."

"అయితే కామన్వెల్త్‌కు ప్రాతిపదిక పార్లమెంటరీ ప్రజాస్వామ్యమే నని మరి దానిలో సైనిక నియంత్రత్వానికి స్థానం ఏదో" అని ఒక విలేఖరి ప్రశ్నించారు.

ఈ విషయమై కామన్వెల్త్‌కు సంబంధించి నిర్ణయం ఏమీలేదనీ, ఇది కామన్వెల్త్‌కు సంబంధించినంతవరకూ పెండరాడు మేలని, కామన్వెల్త్ విమర్శిస్తుందన్నది వేరు విషయమనీ శ్రీ నెహ్రూ అన్నారు.

భారతదేశం రిపబ్లిక్ అయినందుకు కూడా కామన్వెల్త్‌లో ఉన్నదనీ, బ్రిటిష్ రాజుకానికి విధేయులుగా ఉండడం అనే ప్రసక్తి లేదనీ మరో ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

"కామన్వెల్త్ రెండింటిపై ఆధారపడి ఉంది. ఒకటి విశ్వాసం; రెండవది ఈ విశ్వాసంవల్ల పరస్పరం కలిసికొని, సంప్రదింపులు జరుపుకోవడం పద్ధతిలో ఉన్నప్పటి నుంచి కామన్వెల్త్‌లోనూ ఉన్నాం. సమితిలో మనతో ఏకీభవించని దేశాలుంన్నాయని దాని నుండి మనం బయటికి వస్తామా? సమితిలవలాలా మేలు ఉన్నందుకే దానిలో లోపాలు ఉన్నాయి. మనం ఆ వ్యవస్థలో ఉన్నాం. దక్షిణాఫ్రికాలోనిజాతివివక్షతగా వంటి అనేక విషయాలకు కామన్వెల్త్‌లో చేసుకుముఖుడనుకోదు. కాని కామన్వెల్త్‌లో ఉండడానికి మన ఉద్దేశానికి అడ్డం ఏమీ లేదు.

అయూబ్ ఖాన్ పాలనకు కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొంటారా అన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ, అలాంటి సమావేశం ఇప్పుడప్పుడే జరిగే విషయం తమకు తెలియదనీ, పాకిస్తాన్‌లో ఎలాంటి ప్రభుత్వం ఉన్నా తమకు సంబంధం లేదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

వచ్చే మార్చిలోగా భూసంస్కరణలు

(1 వ పేజీ తరువాయి)

"భూమిలేని వ్యవసాయ కూలీలకు కూడా సాంఘిక న్యాయం చేకూర్చాలి. భూసంస్కరణల అమలువల్ల వచ్చే అదనపు భూమిని భూమిలేని వ్యవసాయ కూలీలకు కూడా రాష్ట్ర ప్రభుత్వాలు పంచిపెట్టాలి.

"భూమిని పూర్తిచేసే జానికి పరిమితి ఖరలు కిట్టుబాటు కావాలన్న దృష్టితో ప్రతి పంటకూ నిర్ణీతాలు పట్టే కాలాలలోనే కనీం ధరలు నిర్ణయించాలి. అవసరమైనచోట్ల ధాన్యాన్ని నేరుగా రైతుల నుండి ప్రభుత్వంగా కొనడానికి ఏర్పాట్లు చేయాలి" అని ఈ సిఫారసులలో పేర్కొన్నారు.

ఈ సిఫారసు విషయాలపై ప్రజల దృష్టిని కేంద్రీకరింపజేసేందుకు ప్రతి ఏడాదీ నాలుగు పాదయాత్రలను ఏర్పాటు చేయాలని సూచించారు. (1) చెరకు గడ్డ నాటడం, ధూపార సంరక్షణ, (2) చిన్న నీటి పథకాల నిర్మాణానికి ప్రజలను ప్రోత్సహించడం, (3) ఎరువుల సంబంధ త్రివర్ణం మొదలైన విధానాలలో ఎరువుల నిల్వ, (4) సహకార సంఘాలకు ఋణాలు, పరికరాలు, వ్యవసాయ పరికరాలు మొదలైనవి సరఫరా చేయడంలో ప్రభుత్వానికి తోడ్పడేందుకు పాదయాత్ర ఉద్యమ ప్రచారం, (5) నీటి పారుదల కాల్వలు, పాలాలలో కాల్వల నిర్మాణానికి పనిచేయటం, పంట కాల్వల త్రివర్ణంలో ప్రజల తోడ్పాటు పద్ధతి పొందడం.

పూర్తిగా వ్యవసాయం ఒక గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే పరిమితపడేస్తున్నారనే అపకూపంకలదు కనుక ఈ వ్యవసాయ సూత్రాలు ఇతర రంగాలకు కూడా పరిశీలించి విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని ఈ సంఘం సూచించింది.

ఉన్న అవకాశాలన్నిటినీ పూర్తిగా వినియోగించుకుంటే, తృతీయ ప్రణాళిక ఆఖరుకు మూడేళ్ళ మూడు పాక్షికోత్పత్తి పెంచాలన్న లక్ష్యాన్ని సాధించగలమని వీరు తెలిపారు. వ్యవసాయోత్పత్తికి ప్రభుత్వము, ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

వెనుకబడ్డవారికి రెట్టింపు ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ ఉద్యోగాలు

పార్లమెంటుకు కమీషన్ నివేదిక

56-57 లో జరిగిన కృషి సమీక్ష

న్యూఢిల్లీ, డిసెంబరు 9: "వెనుకబడిన కులాల, జాతుల, సముద్ధరణకు 1957-58 లో అన్ని రంగాలలోను పెద్ద ఎత్తున కృషి జరిగింది. విద్యా వైద్య సౌకర్యాలు ఎక్కువగా కలిగించడమే గాక ఆర్థికాభివృద్ధికి సహకారోద్యమంద్వారా చాలా సహాయం అందజేశారు," అని షెడ్యూల్డు జాతుల, కులాల, కమీషనరు తమ నివేదికలో పేర్కొన్నారు. నివేదికను నేడు పార్లమెంటు ఉభయసభలముందు ఉంచారు. అందులో ఇంకా ఇలా ఉంది.

శ్రీ శ్రీ శ్రీ శంకర్ బాబా నాయకత్వాన భారతీయ ఆదిమ జాతి సేవక సంఘం సూచించిన పథకం ప్రకారం జిల్లాకేంద్రాలలో పర్యవేక్షణ పద్ధతి ఏర్పాటుచేశాం. దీని పనితీరు పరిశీలించి పర్యవేక్షణల ఆయాజాతుల పనితీరుకు కనీసం పదేండ్లయినా పూర్తికాలం పని చేయాలని ప్రమాణం తీసుకుంటారు. సేవక సంఘం పిల్లల కోసం శిక్షణ కేంద్రాలు నడుపుతుంది. రాజఘాట్ వద్ద జనవరి 30 న రాష్ట్రపతి పనులలో వివిధ రాష్ట్రాలలోని అవధికార సేవాసంస్థలకు చెందిన 15 మంది ప్రముఖులు ప్రయాణం తీసుకున్నారు. ఈ అఖిల భారత "శ్రేణికి" పతాకయాత్రగా 15 రాష్ట్రాలకు లంటాయి. రెండింటిని భరించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది."

"ఐ. ఎ. యస్., ఐ. పి. యస్. ఉద్యోగాలకు ఎక్కువమందిని రిక్రూట్ చేస్తున్నాడు. ఈవిధాన ఈ రెండు శాఖల్లోను చేరే ఈ సంఖ్యీయులసంఖ్య ప్రస్తుతం ఈ రెండు శాఖలలోనూ ఉన్న మొత్తం సంఖ్యకు మించుతుంది. ఇది చాలా ప్రశంసనీయమైన అభివృద్ధి. కేంద్రప్రభుత్వ అధీనం, లేదా పర్యవేక్షణ క్రింద అన్నిశాఖలు తమకులాల, జాతులవారికి ఉద్యోగాలివ్వడంలో ప్రభుత్వ ఉత్తర్వులను పాటిస్తానని అంగీకరించాయి. వీలయినంతవరకు అమలుచేయవలసిందిగా ప్రభుత్వ లిమిటెడ్ కంపెనీలకు కూడా ఆదేశాలు వెళ్ళాయి"

అస్పృశ్యతా నివారణ

అస్పృశ్యతా నివారణకై ప్రజా ప్రతినిధులు ఇంకా బలిగా ప్రచారం చేయాలి. ఇందుకోసం యాభై కృషి చేయనివారిని వచ్చే ఎన్నికలకు అభ్యర్థులుగా నిలుపకుండా తమ బాధ్యతను కల్పించాలి. హరిజన సేవక సంఘం నలిగిపోయిన పరిస్థితి, దేశపు కృషీని సమన్వయించాలి."

1800 ఆలయాలలో హరిజన ప్రవేశం

1800 ఆలయాలలో హరిజనులకు ప్రవేశం లభించింది. 200 ధర్మశాలలు, 3 వేల బావులు వాడుకునే అవకాశం కలిగింది. ఇందుపైచెప్పిన రెండు సంస్థలు, మరికొన్ని కృషిచేశాయి."

"పేద జీవన ప్రమాణం పెంచేందుకు సహకార సంస్థలు చాలా దోహదమిస్తున్నాయి. 1956-57 లో ఇందు నిమిత్తం రు 14 లక్షలు ఖర్చుచెయ్యగా 1957-58 లో రు 20 లక్షలు పెట్టించారు. వడ్రంగి, దర్జీపని, త్రాడు చేయటం, బుట్టలు అల్లటం, మొదలైన చేతివృత్తులలో యువతీయువకులకు శిక్షణనిచ్చారు."

"బంజర్ల పం

తుకేర్‌గ్రాంభారత్‌దే

లోకసభలో ప్రభుత్వం స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 9: తుకేర్ గ్రామం నిర్వివాద భారతప్రాంతమేనని లోక్‌సభలో పశ్చిమ ప్రశ్నలకు సమాధానమిస్తూ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ స్పష్టం చేశారు. ఈ గ్రామం ఇప్పుడు పాకిస్థాన్ ఆక్రమణలో ఉంది.

నవంబరు 27 న ఇచ్చిన సమాధానాన్ని శ్రీమతి మీనన్ ఇప్పుడు సరిదిద్దుకున్నారు. తుకేర్ గ్రామం అస్సాంలోని కచార్ జిల్లాలో భాగమనీ, ఇది నిర్వివాద భారత ప్రాంతమేనని ఆమె ప్రకటించారు.

కృష్ణాజిల్లా యువజన సదస్సు

విజయవాడ, డిసెంబరు 6: కృష్ణాజిల్లా యువజన సదస్సు ఈ నెల 13, 14, తేదీలలో జరుగనున్నది. మూడవ దీన హనుమంగారాయ గ్రంథాలయం ప్రాంగణమందు జరిగే ఈ సభలందు వారితో సంఘం ఏర్పడింది. శ్రీ యార్లగడ్డ అధ్యక్షులు, శ్రీయుతులు, పటాని వంకటరత్నం (పట్టణ యువజన సంఘ కార్యదర్శి) యస్. వంకటేశ్వరరావు (పట్టణ యువజనసంఘాధ్యక్షులు) ఉపాధ్యక్షులు, శ్రీ ఉప్పుపాటి రామచంద్రరాజు కార్యదర్శి, శ్రీయుతులు: కిరపు అప్పారావు, ఆర్. కె. టి. కర్మ సహాయ కార్యదర్శులు, శ్రీ పెదవలి రామారావు కోశాధికారి, మరి 11 మంది సభ్యులు.

వంటచెరుకు రుసుం తగ్గింపు

హైదరాబాదు, డిసెంబరు 9: పోలీసరం సమీపంలోగల ప్రభుత్వ అడవులు నుండి కట్టెలు తెచ్చుకొని జీవించే బీద ప్రజల విజ్ఞప్తి పరిగణించి, 59 జూలై 1 నుండి వంటచెరకు తెచ్చుకొనుటకు పుంజానికి రుసుం మనిషి తలమీద మోసే అయితే రు.0_09 న. పై. లకు నుండి 0_08 న. పైసలు, కావడి బరువుకు రు. 0_19 న. పైసలనుండి 0_08 న. పైసలకు తగ్గిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు చేశారు.

కన్నాపురం

అంజనీపుత్ర 1958-లో ప్రతిష్ఠించిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి మహా కుంభాభిషేకం నిర్వహించేందుకు గ్రామస్థులు సమాయత్తమవుతున్నారు. రామచంద్రరావు, తన తల్లి, మేనమామ సాంబయ్య, మేనమామ కుమారుడు గా కొరకు, సుమారు రూ. 1500 విలువచేసే ఒకయకరం భూమిని దానం చేశారు.

శ్రీ॥ శ్రీ॥ మాలకొండయ్య చిత్రపటావిష్కరణ

తెలూరు, డిసెంబరు 8: స్థానిక కాస్త్రీ నిధి సంస్థకు చాలకాలం అధ్యక్షుడుగా వుండిన శ్రీ॥ శ్రీ॥ చిట్టూరి మాలకొండయ్య చిత్రపటాన్ని కేంద్ర విద్యుత్ పారిశ్రామికశాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నిన్న నిధికార్యాలయంలో ఆవిష్కరించారు.

ఆ సందర్భంలో పథకం శ్రీ ముంగమూరు వంకటసుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీ తూములూరి శివరామయ్య శ్రీ॥ శ్రీ॥ మాలకొండయ్య సుగుణ సంపత్తి వివరించి మాట్లాడారు. శ్రీ గోపాలరెడ్డి శ్రీ॥ శ్రీ॥ మాలకొండయ్య అజాతశత్రువన్నారు. న్యాయవాది వృత్తిలో చాలా ప్రతిభ లనిపించుకొన్నారనీ నిధిసంస్థకు బహు చాకచక్యంగా నిర్వహించారనీ అన్నారు. అధ్యక్షుని ఉపదేశాలతో సభ ముగిసింది. (స్వ. వి.)

విజయవాడ సిటీ సివిల్ కోర్టు

OS No. 680/58

ఎస్. జగన్నాథరావు వగైరా: వాద్లు

ఎస్. జగయ్య, వగైరా: ప్రతివాద్లు.

4వ ప్రతివాది శేషయ్యభార్య బచ్చు శేషమ్మ, బెజవాడ,కు నోటీసు.

నీమీద పేసిన పై దావా 17-12-58 తేదీని 6వ అసిస్టెంటుజడ్జి ఎదుట విచారణకు వచ్చును.

పి. శ్రీరామన్, వాది అడ్వకేటు.

చిట్ టెండరు నోటీసు

"ఏలూరు డ్రైనేజీస్కీము ప్రధాన కాలువలో ఎత్తిపోసిటిచే పడుపబడు మూడు రేజ పంపులు పప్పయి, డిలివరీ, ఎరెక్షన్, టెస్టింగ్" పనులకు సీలు చేసిన టెండరు లంప్‌సమ్ (kl) కంట్రాక్టు పద్ధతిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ డివిజన్, విజయవాడవారిచే వారి ఆఫీసులో 8-1-59 తేదీన మా॥ 8 గం॥ ల వరకు దాఖలు చేసుకొనబడి, అదేదినము మా॥ 8-30 గం॥ లకు దాఖలైన టెండరు తెరవబడును. ఇందుకు బయానా మొత్తము రు. 2840.

టెండరు డాకుమెంటు కావలసిన వారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ డివిజన్, పోస్టుబాక్సు నెం 865, విజయవాడ-2 వారినుండి, పెట్టు 1 కి॥ రు. 12/- వంతున చెల్లించి పొందవచ్చును. ఈసొమ్ము దేనితిలోగాని వాపస్ చేయబడదు. టెండరు డాకుమెంటు 15-12-58 నుండి 27-12-58 వరకు అమ్మకమునకు లభించును.

పి. ఆర్. రామప్రసాద్.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (P. H)

విజయవాడ.

నౌకా బలానికి మరొక సర్వే నౌక

నౌకా బలాధికారుల పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబరు 9: భారత నౌకాబల ఉన్నతాధికారులు ఇటీవల ఢిల్లీలో సమావేశమవుతూ మరొక యుద్ధ నౌకను సర్వే నౌకగా మార్చవలసి వుంటుందని, నౌకా మార్గాల (బాటిగేషన్) పటాలు ప్రచురించడంలో వెనుకబడి వున్నామని చర్చించారు.

నౌకా బలానికి చెందిన దీవులాళాఖ ఇదివరకే అండమాన్ ద్వీపంలో ని ఎక్ ఫీల్ ఫ్లాన్ రేవు, ఆ రేవుకు ఉన్న మార్గాల పటాన్ని ప్రచురించినది. బ్రిటిష్ నౌకాబలాధికారులే ఇంతవరకు ఈ పని చేస్తూ వచ్చారు. ఇది సైపుణ్యంతో కూడిన పని కావడమే దానికి కారణం.

ఇకముందు భారత సముద్రతీరం అంతటికీ పటాలు ప్రచురించాలనినౌకా బలాధికారులు ఇప్పుడు సంకల్పించారు.

దీవులాళా కేంద్ర కార్యాలయం డెహ్రాడూన్‌లో ఉన్నది. నౌకా బలాధికారి చెందిన మూడు సర్వే నౌకలు, రేవుల అధికారులు, ఇతరులు సేకరించిన సంపూర్ణ భోగట్టా ప్రోదీకరించి నౌకా మార్గాల పటాలు తయారు చేయడం ఈ కార్యాలయం చేపడుతుంది.

భారతి సముద్ర తీరాన్ని సర్వేచేసి ఇప్పటికే ఒక శతాబ్దం పైగా అయినది. కనుక తిరిగి సర్వేచేసి కొత్త పటాలు ప్రచురించాలని సంకల్పించారు. ఇవి వాణిజ్య నౌకలకుకూడా చాలా ఉపయోగం. (స్వ. వి.)

ఆకాశవాణి కార్యక్రమాలు

హైద్రాబాదు - విజయవాడ సలహాసంఘ సిఫార్సులు

మద్రాసు, డిసెంబరు 8: దక్షిణ్యత నియోజించేటందుకే, కేంద్రాన్ని గురించి సమగ్రమైన జ్ఞానాన్ని సమకూర్చుటంటే కార్యక్రమాలను, "భారతిదర్శన్" అంటి జాతీయ, గ్రామీణ కార్యక్రమ ప్రసార కాలంలో యింకా విరివిగా ప్రసారం చేయాలని ఆకాశవాణి హైదరాబాదు విజయవాడ కేంద్రాల సంయుక్త గ్రామీణసలహా సంఘం సభ్యత్వం చేసింది.

ఈ సంఘం డిసెంబరు 6న ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో సమావేశమైంది. గ్రామీణ కార్యక్రమాలు మెరుగుదల ప్రసారం సమీక్షించడానికే ఉద్దేశించిన సంఘం అభిప్రాయపడింది. మేలిరకం పశుజాతులు, ఎరువులను గురించి సమాచారాన్ని, రైతులకు సంబంధించిన వార్తలను అడపాదడపా ప్రసారం చేయాలని సూచించింది. కార్యక్రమాలు శ్రోతలకు, ముఖ్యంగా గ్రామీణ శ్రోతలకు, ప్రణాళికా విజయాలను గురించి వివరంగా తెలియజేస్తున్నాయనీ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై పారిశ్రామికీకరణవల్ల కలుగగల ప్రభావాన్ని గురించి, గ్రామీణులకు తెలియజేయాలనీ, సభ్యులు అభిప్రాయపడ్డారు. పంచవర్ష ప్రణాళికను గురించి జరుగుతున్న ప్రచారం సంతృప్తికరంగానే ఉన్నట్లు సంఘం అభిప్రాయపడింది.

అధికార వికేంద్రీకరణ పంచాయతీల్లో కొత్త బాధ్యతలను వహించవలసిన వారికి ఇరవదేశాలలోని వ్యవస్థలను గురించి తెలపడం మంచిదని వారు తెలియజేశారు."

"ప్రణాళిక, మీరు". "మీ ప్రణాళికను తీర్చండి." అనే రెండు కార్యక్రమాలు ప్రణాళికను గురించినవి. ఇవి వరకే ప్రసారంఅవుతున్నాయి. "ప్రణాళిక, పంచాయతీలు" అనే పేరిట మరో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం మంచిదని సంఘం సూచించింది. ఈ కార్యక్రమం ద్వారా శ్రోతలపై వచ్చే కొత్త బాధ్యతలను వివరించాలి. ఈ సందర్భంలో గ్రామీణుల హృదయాలకు హత్తుకొనే ఒకటి రెండు పాటలను బాగా ప్రచారంలోకి తేవడం అవసరం అని గూడా వీరు భావించారు.

గ్రామీణ ప్రజలలో కుటుంబ నియంత్రణను ప్రచారం చేయడానికి ఇంకా ఎక్కువగా కృషి జరగాలని సంఘం హెచ్చరించింది.

గ్రామీణ ప్రజలలో విద్యావ్యాప్తి, ప్రచారం పొగిందడానికి, ప్రతి గ్రామంలోను సామూహిక రేడియో పెట్టను నెలకొల్పే విషయం పరిశీలించవలసిందిగా సంఘం ఏకగ్రీవంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం డైరెక్టరు శ్రీ జి. పి. ఎస్. నాయర్ సమావేశానికి అధ్యక్షత వహించారు. సభ్యులు శ్రీమతి కె. రామసుబ్బమ్మ, శ్రీయుతులు ఎస్. ఎస్. రాజలింగం, ఎస్. వి. డి. ప్రసాద్, కొకావి వంకటరత్నం, డి. హయగ్రీవ ఆచార్య, పి. వీరభద్రస్వామి, సమావేశానికి హాజరైనారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రచారశాఖ డైరెక్టరు శ్రీ మన్వి వకసింగరావు, ఫీలు పబ్లిసిటీ ఆఫీసరు శ్రీ ఎస్. కె. సుందరరావు, ఫీలు పబ్లిసిటీ ఆఫీసరు శ్రీ పి. పి. భియంకరాచార్య, ఫీల్డు పబ్లిసిటీ ఆఫీసరు శ్రీ డి. కృష్ణరావు కూడా హాజరైనారు.

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం గ్రామీణ కార్యక్రమ నిర్మాత, విజయవాడ కేంద్రం గ్రామీణ బాలల కార్యక్రమాల అసిస్టెంటు ప్రొడ్యూసరు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

విజయవాడ కేంద్రం అసిస్టెంటు స్టేషను డైరెక్టరు శ్రీ టి. వంకటరత్నం కార్యదర్శిగా వ్యవహరించారు.

విద్వాంసులకు సహాయం

'అర్జీల అవసరం లేకుండా చేయాలి'

శ్రీ క్రొవి సత్యనారాయణ సత్కార సభలో సూచన

గుంటూరు, డిసెంబరు 4: గాన కళాప్రపూర్ణ శ్రీ క్రొవి సత్యనారాయణకు భారతప్రభుత్వం మూడవసారి రూ 100/- ల గౌరవభృతిని మంజూరుచేసిన సందర్భంలో ఆయనను అభినందించడానికి స్థానిక ఆంధ్రవిపంచి వారొక సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముదిగొండ విద్యాలయ సంగీత కళాభిమాని ఆచార్య పి. సాంబమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కొత్తపల్లి కృష్ణమాచార్యులు, టి. ఎస్. పి. వి. నారాయణాచార్యులు, మూచిభొట్ల ప్రభాకరశాస్త్రి, వింజమూరి శ్రీనివాసాచార్యులు శ్రీ సత్యనారాయణశాస్త్రి ప్రతిభాప్రాగల్భ్యాలను ప్రశంసించారు. పంపన్ పద్మనాభ శ్రీ శాస్త్రి పండితశ్రీ శాలువను బహూకరించారు.

అధ్యక్షుడు శ్రీ శాస్త్రితో తమకు గల పరిచయాన్ని వివరించి, గొప్ప సంగీత విద్వాంసుని సమ్మానించినందుకు సంతోషిస్తున్నట్లు అభినందించారు. విద్వాంసులు సహాయంకోసం అర్జీలు పెటుకోలసిన పరిస్థితి కలగటం కోదగినదనీ అర్జీలు లేకుండానే ప్రభుత్వం విద్వాంసులను గుర్తించి సత్కరించాలనీ వారు అన్నారు.

గేయనాటకముల విశిష్టత

తిరువారి ఆచార్య పొంబమూర్తి గేయనాటకముల విశిష్టతనుగురించి ఉపన్యసించారు. సంగీతంలో గానరసం ఒక్కటే పుట్టుందనీ గేయ నాటకాలలో నవరసాలూ వుంటవనీ, సంగీతం, సాహిత్యం, నటన ఈ మూడింటి త్రివేణీ సంగమం గేయ నాటకమనీ, ఈ గేయ నాటకరీతినివరించి ఇంకా ఎక్కువ పరిశోధన జరగాలనీ ఆయన అన్నారు. దక్షిణాదిని విశిష్ట సుధారాష్ట్ర) ప్రభువు శాహాజీ బ్రాసిన 'పలకీ సేవా ప్రబంధం,' చెంగల్వరాయశాస్త్రి రచించిన 'సుందరేశ విలాసం', త్యాగరాజు 'ప్రహ్లాద భక్తి విజయం', 'నారదచరిత్రం', మొదలైన వాటిని పేర్కొని వాటిలోని కీర్తనల స్వారస్యాన్ని ఆయన వివరించారు. త్యాగరాజు 'సీతారాము విజయం' అని ప్రబంధం వ్రాశారనీ, కాని అది దొరకలేదనీ అన్నారు. మన సంగీతంగురించి బాగా అవగాహన చేసుకోవాలంటే త్యాగరాజు కృతులన్నిటినీ జాగ్రత్తగా పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ భాగవతుల సీతారామయ్య పాటకచేరీ చేశారు. సంపత్ కార్యదర్శి భవ్యవాద సమర్పణంతో సభ సమాప్తమైంది.

యన్. జి. వి. ల జీతాల క్రొత్త స్కేళ్లు

గుంటూరుజిల్లా సంఘం విజ్ఞప్తి

గుంటూరు, డిసెంబరు 6: ప్రభుత్వం ఉద్దేశిస్తున్న క్రొత్తజీతాల స్కేళ్లు ఈ ఏడాది ఏప్రిల్ నుండియా అనులలో కొచ్చిపటుగా లెక్కగట్టి ఇవ్వాలని, జిల్లాసంఘం విజ్ఞప్తి, ప్రభుత్వ నిర్ణయాలు వెంటనే ప్రకటించాలని ప్రభుత్వానికి జిల్లా యన్. జి. వి. ల సంఘం నిన్న ఒక విజ్ఞప్తి చేసింది. శ్రీ మజ్జి మోహనరావు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ బి.అర్జునరావు జిల్లాసంఘం నిధుల ఆదాయాలలోగల చిక్కులు వివరించారు. ఇంటిఅద్దె అలవెన్సు మానివేయడానని, ప్రస్తుతం ఉన్నవారికి "వయిటేజీ"ని ప్రతి మూడు సంవత్సరాలు లేదా అందులో కొంతకాలం అనుభవించ, ప్రాపదికగా ఒక అడ్వాన్సు ఇంక్రిమెంటు మంజూరు చేయాలని కోరారు.

ఇంటిఅద్దె అలవెన్సు, మానకుండా ఒకే కాలాకా ప్రధాన కేంద్రాలకు ఇతర తోటకూడా వర్తింపచేయాలని సూచిస్తూ తీర్మానించారు.

రాష్ట్ర సమీక్షక మహాసభలు

రాజమండ్రి, డిసెంబరు 6: ఫారిన్ సిస్టమ్ చేతుక సంఘ కార్యవర్గ సమావేశము శ్రీ పొత్తుల వీరభద్రరావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర సమీక్షక మహాసభలను వచ్చే మార్చిలోపల ఇక్కడ జరపాలని తీర్మానించారు.

శ్రీ వీరభద్రరావు అధ్యక్షుడుగా, శ్రీ యాపంరెడ్డి వంకట్రావు కార్యదర్శిగా శ్రీ పెడి వంకట్రావు సంయుక్త కార్యదర్శిగా, శ్రీయుతులు కొండపల్లి భాస్కరరావు, పుచ్చాడి వరసీంహమూర్తి, దంటు కృష్ణమూర్తి ఉపాధ్యక్షులుగా ఒక ఆహ్వానసంఘం ఏర్పడింది. 1958 లో తెలుగు సినీరంగంలో ఉత్తమ నటీనటులను, నిర్మాతను, రచయితను ఎన్నుకోడానికి బ్యాలట్ నిర్వహించాలని రాష్ట్ర సంఘాన్ని కోరుతూ, బ్యాలట్‌లో ఎన్నుకోబడినవారిని యిక్కడ జరిగే మహాసభలలో సన్మానించాలనీ తీర్మానించారు. (స్వ. వి.)

ఖమ్మం జిల్లాలో శాంతి భద్రతలు

ప్రభుత్వానికి కమ్యూనిస్టుసభ విజ్ఞప్తి

ఖమ్మంమెట్టు, డిసెంబరు 5:— జిల్లాలో ప్రతిపక్ష కార్యకర్తలపై దౌర్జన్యాలు అరికట్టాలనీ, పోలీసులు శాంతి భద్రతలను పక్షపాతంగా కాపాడేటట్లు చూడాలనీ, ప్రభుత్వాన్ని కోరుతూ పెనుబల్లిలో గత మూడు రోజులుగా జరిగిన జిల్లా కమ్యూనిస్టు మహాసభ తృతీయ సమావేశంలో తీర్మానించారు.

సుమారు 200 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. శ్రీ తమల ప్రసాదరావు నివేదిక చదివారు. ప్రభుత్వం తలపెట్టిన భూసంస్కరణలు భూస్వాములకే లాభకరమని, పేదరైతాదులకు కాదని పార్టీ మార్చకుండా కానిసే రాష్ట్రానికంతటికీ వర్తింపజేయాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు. అక్రమంగా ఖదస్సు నిర్మించాలని సూచించారు. ప్రభుత్వ బందరాయి భూములపై జీవించే హరిజన తదితర పేదలకు పట్టాలివ్వాలని అభ్యర్థించారు.

కార్యదర్శిగా శ్రీ తమల ప్రసాదరావు, సభ్యులుగా శ్రీ వి. వంకటేశ్వరరావు, శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య, ప్రభృతులు 18 మంది ఎన్నికైనారు.

కేరళ ప్రభుత్వం సాధిస్తున్న విజయాలు

బహిరంగసభలో శ్రీ కాపి వారాయణ రెడ్డి ప్రసంగిస్తూ కేరళ ప్రభుత్వాన్ని పడగొట్టడం జరిగితే ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని, దాదాపుగా మాత్యి చేయడమేనన్నారు. ఇతర ప్రభుత్వాలు చేయలేని అనేక పనులను అతిస్వల్ప కాలంలో కేరళ చేయగలిగిందని వివరించారు. శ్రీ కల్లాటి కృష్ణయ్య అధ్యక్షత వహించారు. శ్రీ మదుసూదన్ చంద్రశేఖరరావు శ్రీ టి. వి. విఠల్ రావ్, మాట్లాడారు. శ్రీ కె. పున్నయ్య శాస్త్రి వందనాలు చెప్పారు.

ఆంధ్రలో చెరకు సాగు

నిరుటివాద కొంచెం పెరుగుదల

హైదరాబాదు, డిసెంబరు 9: ఈ సంవత్సరం డిసెంబరు ఆఖరువరకు 187,500 యకరాలలో చెరకుసాగు అయింది. ఇది నిరుటి విస్తీర్ణం 1,85,000 యకరాలలో పోలిస్తే 1%, అయితే గతం 127,700 యకరాలతో చూస్తే 8% ఎక్కువ.

హైదరాబాదు, మహబూబ్‌నగరం, అదిలాబాదు జిల్లాలో చెరకుసాగులో మార్పు ఏమీ లేదు. శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, కడపజిల్లాలో చెరకు సాగు కిందివిస్తీర్ణం పెరిగి మిగిలిన జిల్లాల్లో తగ్గింది. నూటికి 88 శాతం చెరకుసాగు శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, చిత్తూరు, నిజామాబాదుజిల్లాలో వుంది. కడపజిల్లాలో తప్ప మిగిలిచోట్ల పైరు తృప్తికరంగా వున్నట్లు తెలుస్తుంది. ఈ లెక్కన ఈ సంవత్సరం 872,200 టన్నుల చెల్లం తయారు కావచ్చని అంచనా.

ఈ సంవత్సరం నెప్పెంబరు ఆఖరు వరకు ఆంధ్రప్రదేశ్‌లో 402,400 యకరాలలో మొక్కజొన్నలు (మొయిజ్) 2,690,000 యకరాలలో జొన్నలు (జవార్) 1,800,100 యకరాల్లో బజ్రా, 490,200 యకరాలలో రాగులు సాగుఅయినట్లు వంట అందగా నివేదికలద్వారా తెలుస్తోంది.

98,800 యకరాలలో నెప్పెంబరు ఆఖరువరకు జనుము (మెస్తా) వేశారు. జనుము క్రింద విస్తీర్ణం నిరుటికంటే 5% తగ్గింది.

ఉరవకొండలో చేనేత సహాయ కేంద్రం

ఉరవకొండ, డిసెంబరు 4: ప్రభుత్వమే నూలును యిచ్చి మగ్గాలపై నేయించే పారిశ్రామికులకు సమష్టి సహాయ కేంద్రాన్ని వెంటనే ఇక్కడ ఏర్పాటు చేయాలని ముఖ్య మంత్రికి స్థానిక చేనేత పనివారు ఒక సమావేశమును పంపుకొన్నారు.

ఉరవకొండ — అనంతపురం జిల్లాలో ఒక పెద్ద చేనేతకేంద్రం. వారాపు రెండు వేల చేమగ్గాలున్నవి. గత ఆరు నూరాలుగా వస్త్రాలు ఖర్చు గావందువలన చేనేత పనివారు నిరుద్యోగులుగా వుంటున్నారు. స్థానిక సంఘం కూడా అన్ని పక్షాలందరికీ కలిసి పని చేస్తున్నది నిధులలో వుంది. ధాన్యం ధరలు ఎంతో పెరిగినవి. ఈ పరిస్థితులలో పైరీతిగా చేనేత కేంద్రం స్థాపించి తిమకు గంజి దొరికేటట్లు చూపవలెనని చేనేత పనివారు అర్థించారు.

కాళిదాస జయంతి

హైదరాబాదు, డిసెంబరు 10: ఈ నెల 13 తేదీ సాయంత్రం 6 గంటలకు ఉస్మానియా విశ్వవిద్యాలయ, ఆర్ట్సు, కామర్సు కళాశాల సంస్కృతి సంఘం ఆధ్వర్యాన సుల్తాన్‌బజార్‌లోని కృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయంలో జరిగే కాళిదాస జయంతికి కేంద్ర మంత్రి శ్రీ బూరుల రామకృష్ణారావు అధ్యక్షత వహిస్తారు. ఆచార్య తిరుమల శ్రీనివాసాచార్యులు ప్రసంగిస్తారు. (స్వ. వి.)

హరిజనోద్ధరణ కృషి ప్రాముఖ్యం

ప్రముఖుల వివరణ

ఆకివీడు, డిసెంబరు 4: గత నెల 30 వ తేదీన రాష్ట్రంలో పలుచోట్ల హరిజన సంక్షేమ దినోత్సవాలు జరిగాయి. ప్రముఖులు ఈ ఉత్సవాలలో పాల్గొని హరిజనోద్ధరణ కృషి ప్రాముఖ్యాన్ని తెల్పారు.

కాళ్ళకూరు గ్రామంలో ఆకివీడు అభివృద్ధికేంద్ర ఆధ్వర్యాన జరిగిన ఉత్సవంలో ప్రముఖ కాంగ్రెసు కార్యకర్త శ్రీ గాదిరాజు లచ్చిరాజు జాతీయపతాకాన్ని ఎగురవేశారు. యువజనశక్తి పత్యులు, హరిజనులు, హరిజనవాడలోని పిల్లలను పరిశుభ్రం చేశారు. జాడలోని ఇండ్లన్నింటిని ముగులలో అలంకరించారు. అభివృద్ధి కేంద్రం అధికారి శ్రీ కె. సింహాచలం సాంఘికవిద్యా ప్రచారకులు శ్రీ ఎస్. పర్వేశ్వరరావు, కుమారి టి. కేవమ్మ, పంచాయతీ అధ్యక్షుడు ప్రతిఇంటినీ తడిపివేసి, శుభ్రంగా ఉన్న ఇళ్ళ యజమానులకు బహుమతులు పంచిపెట్టారు. అటల పోటీలు, భజనలు, కీర్తనలు జరిగాయి. అభివృద్ధి సలహా సంఘ పత్యుడు శ్రీ వి. జోషెఫ్ అధ్యక్షతన బహిరంగ సభ ఏర్పాటయింది. శ్రీ సింహాచలం హరిజన సంక్షేమానికి ప్రభుత్వం జరుపుతున్న కృషిని వివరించారు. శ్రీ పర్వేశ్వరరావు ఉత్సవ ప్రాముఖ్యాన్ని తెల్పారు. అటల పోటీలలో గెలుపొందిన బాలికి, కీర్తన ప్రదర్శనంలో ఎన్నికైన బాలికకు బహుమతులు శ్రీ లచ్చిరాజు బహుమతులిచ్చారు. పిలలకు మిఠాయి పంచిపెట్టారు. తదుపరి సమావేశం కి భోజనాలు జరిగాయి.

శ్రీ సింహాచలం హరిజన సంక్షేమానికి ప్రభుత్వం జరుపుతున్న కృషిని వివరించారు. శ్రీ పర్వేశ్వరరావు ఉత్సవ ప్రాముఖ్యాన్ని తెల్పారు. అటల పోటీలలో గెలుపొందిన బాలికి, కీర్తన ప్రదర్శనంలో ఎన్నికైన బాలికకు బహుమతులు శ్రీ లచ్చిరాజు బహుమతులిచ్చారు. పిలలకు మిఠాయి పంచిపెట్టారు. తదుపరి సమావేశం కి భోజనాలు జరిగాయి.

ఉండూరులో

జిల్లా హరిజన సేవక సంఘం, హరిజన సంక్షేమశాఖ సంయుక్త యాజమాన్యాన ఉత్సవం జరిగింది. మార్కండేయస్వామి ఆలయంలో సమిష్టి ప్రార్థనలు జరిగాయి. సాంఘికవిద్యా ప్రచారకురాలు శ్రీమతి ఓ. సరస్వతి అధ్యక్షతన బహిరంగసభ ఏర్పాటయింది. క్రియాతులు ఎం. ఫణిశాస్త్రి, ఎస్. సూర్యచంద్రరావు, వి. రాజారావు, ప్రసంగించారు. పతకాలు బాలికలకు ప్రారంభ శిక్షణ గానం చేశారు. పథాధ్యక్షులకు బాలబాలికలకు బహుమతులు పంచిపెట్టారు.

నూతిపాడులో

పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వేముల పల్లి రాఘవయ్య హరిజనవాడలో జాతీయపతాకాన్ని ఎగురవేశారు. రామచంద్రపురంలో సమిష్టి ప్రార్థనలు జరిగాయి. హరిజన సేవాకార్యకర్తలు పారిశుద్ధ్యకార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం సమావేశ భోజనాలు జరిగాయి. పాయంత్రం పిల్లలకు ఆటల పోటీలు ఏర్పాటయ్యాయి. తాలూకా హరిజన సేవక సంఘ కార్యదర్శి శ్రీ ఎం. వంకటప్పయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. అభివృద్ధి శాఖ ఉద్యోగులు, పంచాయతీ అధ్యక్షుడు ఉపన్యసించారు. ఇరు పరిశుభ్రంగా ఉంచుకున్న హరిజనులకు ఆరోగ్యంగా ఉన్న పిల్లలకు బహుమతులు పంచిపెట్టారు.

రోడ్ల నిర్మాణం పట్ల ఎక్కువ శ్రద్ధ

నరసాపురం పురపాలకులకు కలెక్టరు సలహా

నరసాపురం, డిసెంబరు 6: 1956-57లో రు 1500 ఖర్చుచేసి 1957-58లో రు 21 వేల ఖర్చు చేసినా ఒక్క ప్రధాన రోడ్డు చేయ చేలేదని, మరికొన్ని రోడ్లు కంకర రోడ్లుగా మార్చలేదని, ఇతర రోడ్లు తారురోడ్లుగా చేయలేదని, విమర్శిస్తూ, దుమ్ములేకుండ రోడ్ల నిర్మాణానికి, తారు రోడ్ల నిర్మాణానికి, ప్రస్తుత సంవత్సరంలోనైనా పథకం రూపొందించి అమలుచేయాలని పురపాలకులకు జిల్లా కలెక్టరు సలహా ఇచ్చారు. 1957-58 పరిపాలనా నివేదికను పరిశీలిస్తూ నాలుగు కాలాలలో నివేదికలు రాగల దని చెప్పారు. విద్యాసంబంధ్యల జరక్కుండా మాసంగుకు 'జలపుట్ చాం'

"125 భూమాలు దీపాలను తీసి వేసి విద్యుద్దీపాలు అమర్చాల్సి వున్నది. అది ఇంకా చేయలేదు. కనుక ఆ పని వెంటనే చేయాలి. నిర్వాణ విద్య లేనే లేదు. కేవు సంక్షేమ కేంద్రంలో జరుగుతున్న దని కృష్ణకిరంగా లేదు. మరో హాల్ అనే వెంటనే నియమించి ఎక్కువమందికి సహాయం అందజేయాలి. పరిశుభ్రపరచిన నీటి సరఫరా పథకం వెంటనే అమలు చేయాలి. మురుగు పారుదలకూడా చాలా అవసరం. పట్టణాభివృద్ధి, విస్తరణ పథకాలు యాలాందంలోచాలి. సర్వే పని వెంటనే ప్రారంభించాలి."

"మరుగుదొడ్లను నిర్మించవలసి వారికి ఇండ్ల యజమానులపై తీవ్ర చర్యలు తీసుకోవాలి. బస్సుస్టాండు ఏర్పాటు కాపాయిలాల ఏర్పాటు, బస్టాండు, మార్కెటు మెడ, మరమ్మతులుజరగాలి అడి పెంచాలి."

తిరుత్తని పాఠశాలలో సాంస్కృతి కోత్సవాలు

తిరుత్తని, డిసెంబరు 6: పోర్టు ఉన్నత పాఠశాలలో సాంస్కృతికోత్సవాల కార్యక్రమం గత నెల 80 వ ప్రారంభమైంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. కామయాగి సాంస్కృతిక మహోత్సవాల నిర్వహణ కార్యక్రమమును, పాఠశాల చరిత్రను వివరించే నివేదికను చదివి సభ్యులకు స్వాగతం చెప్పారు.

చిత్తూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎమ్. ఆహమ్మద్ తిహీర్ ఆజాదీ సభకు అధ్యక్షత వహించి ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లి తండ్రులకు సందేశం ఇచ్చారు. పాఠశాలవారు నిర్వహించిన సాంస్కృతిక మహోత్సవ కార్యవిధానాన్ని ప్రశంసించారు. తిరుత్తని పోర్టు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, మదరాసు శాసనసభ్యుడు శ్రీ కె. విజయకుమార్ సాంస్కృతిక ఉత్సవ కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేయగా తిరుత్తని ఉన్నత పాఠశాలలోని తన విద్యార్థి జీవితాన్ని గూర్చి, స్వరీయ దివాన్ బహదూరు పిలిని మునిస్వామినాయుడు ఆజాదు పోర్టు అధ్యక్షుడు తమ్ముడుగా వుండి ఈ పాఠశాలకు చేసిన సేవలను గూర్చి ఉపన్యసించి విద్యార్థులకు శుభసందేశం చెప్పారు. తిరువేంద్రం ఉన్నత న్యాయపీఠం మాజీ ప్రధాన న్యాయమూర్తి, మదరాసు శాసనసభ్యులు శ్రీ టి. ఎం. కృష్ణస్వామి అయ్యరు విద్యార్థుల జీవిత తత్వమును గూర్చి చెప్పి ఆటల పోటీలలో నెగ్గిన వారికి బహుమతులు పంచి పెట్టారు. ఆ తరువాత విద్యార్థి విద్యార్థినులు, ఉపాధ్యాయులు హిందీ, తెలుగు, తమిళం, ఇంగ్లీషు భాషలలో తక్కువి నాటకములను ప్రదర్శించారు. శ్రీ ఎం. సుందరరాజన్ వందన సమర్పణం చేశారు. ఈ సాంస్కృతిక ఉత్సవములను పురస్కరించుకొని పాఠశాల భవనమునందు ఏర్పాటు చేసిన ఆట గ్యాలరీలోని చిత్రపటములు మరియు వైజ్ఞానిక వస్తు ప్రదర్శనం ప్రేక్షకులను బాగా ఆకర్షించింది. (స్వ. వి.)

తెనాలిలో దొమ్మి

సెషన్సుకోర్టులో ముద్దాయిల విచారణ

తెనాలి, డిసెంబరు 8: తెనాలిలో గత ఏప్రిల్ 20 వ తేదీన రెండువర్గాల మధ్య జరిగిన దొమ్మిలో ఇద్దరు వ్యక్తుల హత్యకు కారకుల

ఓడియన్ - (మద్రాసు)

మా॥ 5, రా॥ 9-15

ఆదివారాల్లో, కిలుపుదినాలలో ఉ॥ 10 కు

కలనచిత్ర చరిత్రలో ఉత్తమచిత్రం. దాదాపు 7 కోట్ల రూపాయల ఖర్చుతో తయారై నది. బొంబాయిలో 81 వారాలు ప్రదర్శింపబడినది.

పిపిల్ బి. డి మిల్లివారిచే తయారుచేయబడిన

ది టెన్ కమాండ్‌మెంట్స్

విస్టావిజన్ మరియు టెక్నికలర్లలో ఒక సారమైనటి చిత్రం.

ప్రవేశరుసుములు : రు. 3-15, 2-62, 1-81, 1-07 మొదటి మూడు తరగతులకు రెండవ వారములో కూడా ముందుగానే టికెట్లు రిజర్వు చేసికొనవచ్చును. మీ సౌకర్యముకొరకు అడ్వాన్సు బుకింగ్ ఆఫీసు ఉ॥ 9.30 నుండి రా॥ 8 వరకు తెరచి వుంచబడును.

అలిఘర్ లో పాల్గొనుచున్న అంతర్విశ్వవిద్యాలయ టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొంటున్న ఆంధ్ర విశ్వవిద్యాలయ బృందం. ఎడమనుంచి— కూర్చున్నవారు: శ్రీ కె. భాస్కర్ (కాపెన్). శ్రీ జి. వి. నరసింహారావు (మేనేజరు), శ్రీ ఆర్. వి. అప్పారావు. నిలబడినవారు: శ్రీ యం. యస్. పాయి, శ్రీ యం. వేణుగోపాల్.

గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, నెల్లూరు, మద్రాసు, బెంగుళూరు, మైసూరు పిలుపు వసుపరించి రాక!

మీ వరలక్ష్మి కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ వైద్య వాచస్పతి, భారతి

యీ క్రింది నగరములలో సంప్రతింపండి:

గుంటూరు: ప్రతినెల 11 (మ॥ 9-0 నుండి సా॥ 7) ఉదిని శ్రీ కృష్ణ భవన్, పేటబోర్డు, ఫోన్: 181

విజయవాడ: ప్రతినెల 12వ తేదీ (మ॥ 7-00—12-30; సా॥ 4.0—6-0 వరకు) వెలిశాల హోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధీనగర్ ఫోన్: 288.

రాజమండ్రి: ప్రతినెల 13 (మ॥ 7-30 సా॥ 8) శాంతి నివాస్. ఫోన్: 22-A

నెల్లూరు: ప్రతినెల 14వతేదీ (మ॥ 7-30—12-30) హోటల్ అజంతా, టంక్ రోడ్. ఫోన్: 100

మద్రాసు: ప్రతినెల 14వతేదీ (సా॥ 4 నుండి 7-30) 15వ తేదీ (మ॥ 7-30—12-30; సా॥ 4-0—7-30) 26వతేదీ సా॥ 4-0—7-30) 27వ తేదీ (మ॥ 7-30 నుండి 11-00 వరకు) ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్, మైలాపూర్, ఫోన్: 86461.

బెంగుళూరు: ప్రతినెల 16 వ తేదీ (మ॥ 7-30—12-30; సా॥ 4-0—7-30) 25 వ తేది (సా॥ 8—7-30) 26 వ తేదీ (మ॥ 7-30—12-30) మద్రాసు ఉడ్‌లాండ్స్ హోటల్ నెం. 5 సంపంగి టాంక్ రోడ్, ఫోన్: 2161.

మైసూరు: ప్రతినెల 17 (మ॥ 7-30—12-30; రా॥ సా॥ 4—7-30) ఇంద్రభవన్ హోటల్, కృష్ణరాజ రోడ్, ఫోన్. 590.

కేరళవస్త్రుంగుటకు వీరు విమానంలో వెళ్లగలరు- క్రింది వ్యాధులకు వీరి విలువైన వైద్యసలహాపొందుటకు పైచోటలను గమనింపుడు. గుండెజబ్బు, మతిభ్రమ, అజీర్ణ వ్యాధులు, రక్తదోషాలు, శ్వేతకుష్ఠు, వరములు, ఆపస్మార, బోదకాలు, భగందరం. ఉబ్బసం, మూర్ఛ, అతిమూత్రం, వాతరోగము.

NAVRATNA KALPA PHARMACY
Illuundur City (India)

సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు

కాయితా పద్ధతిమీద కొనే ఇండ్లు నిబంధనలలో తెలిపియున్న ప్రకారం ట్రస్టుకు తప్ప మరొకరికి పొధారణముగా యిండ్లు యింకమీద మార్పుచేయుటకు, లోగడ, మరియు యిప్పటి ట్రస్టు పథకాలింగ్ స్కీములు అంగీకరింపవు. మరియు మద్రాసులో నుంచి యిండ్లు కొటాయించుకొన్న వారు వానిని యితరులకు అద్దెకిచ్చుటకు కూడా అనుమతింపబడదు.

(కాపెన్) డి. జ్ఞానోలివు బి.ఏ.ఎస్. చెర్మన్.

88, మౌంట్ రోడ్, మద్రాసు-15.

హిందూస్తాన్ షిప్ యార్డు ప్రైవేట్ లి॥ విశాఖపట్నం

వారు, యీక్రింద వివరించిన రెండు పనులకు 19-12-58 మ॥ 3 గంటలవరకు, కవరులో టెండరులు ప్రాసి, చీఫ్ ఇంజనీరుకు అడ్రసుచేసిన సీలుచేసిన టెండర్లు కాళలుచేయ కోరుచున్నారు. దాఖలైన టెండర్లు అప్పటో హాజరైవున్న కంట్రాక్టర్ యొక్కటచీఫ్ ఇంజనీరుగారిచే తెరువబడును. టెండరు షెడ్యూల్లు, ఇందుకు సంబంధించిన డ్రాయింగులు, సివిల్ ఇంజనీరుగారు డిపార్టుమెంటువారి ఆఫీసులో ఒక్కొక్క పని 18-12-58 తేదీ వరకు పనిచేయు దినములలో రోజొకానొకనూ రు 10/-లు కట్టి సీల్డు టెండర్లు కొనుటకు వెల్లించి, (యీ సొమ్ము తిరుగరాదు) పొందవచ్చును.

ఎస్టిమేటు మొత్తం

1. యార్డులో డ్రెయినులు గు. కట్టుట. 21,000
2. పాక, కొత్త కాలనీలలో తుపాను నీటిని తొలగింప తగిన పర్యాలు తీసుకొనుటకు 25,500

టెండర్లతో రూపిమేటు మొత్తం మీద ఎన్నిసుమనీ 2% వంతున నేటు బ్యాంకువద్దు చెల్లించి పొందిన లేక, చీఫ్ అకౌంటెంటు షిప్‌యార్డు వారిపేర డ్రాఫ్ గాని పంపుకొనవలెను.

ఏ కారణములు తెలుపకుండా టెండరు నైనను అంగీకరించుటకు లేక అన్ని నిరాకరించుటకు తగిన అధికారము మేనేజుమెంటువారు రిజర్వు చేసికొనియున్నారు.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor K. Sambhunarasad.

క్రీడారంగం

శ్రీకాకుళం జిల్లా కేంద్రమండల పోటీలు

మూడు ఆటలలో సరసన్నపేట హైస్కూలు గెలుపు

(స్వకీయ విలేఖరి)

సరసన్నపేట, డిసెంబరు 8: శ్రీకాకుళంజిల్లా కేంద్రమండల ఆటల పోటీలలో సరసన్నపేట బాలురు హైస్కూలు కొక్కొరింగ్ టెన్నిస్, బాడ్మింటన్ మైల్ రిలే ఆటలలో గెలుపొందింది. బాడ్మింటన్‌లో విశాఖపట్నం హైస్కూలు బాస్కెట్‌బాల్‌లో ఆమదాలవలస బోర్డు హైస్కూలు గెలుపొందాయి.

ఆమదాలవలస పాఠశాలకు చెందిన యం. రామమూర్తి ఇంటర్మీడియేట్ బోర్డ్స్ ఛాంపియన్‌షిప్ పతకం ఇచ్చారు.

ఈ ఉత్సవాలకు సరసన్నపేట అభివృద్ధి కేంద్ర ఉద్యోగి శ్రీ కె. కె. విశ్వనాథం ఈ నెల 8 వ తేదిన ప్రారంభోత్సవం జరిపారు. అదేరోజున బహుమతుల ప్రదాన జరిగింది. శ్రీకాకుళం జిల్లాబోర్డు ప్రత్యేకాధికారి పర్సనల్ అసిస్టెంటు శ్రీ కె. నరసింహరాజా ఈ సభకు అధ్యక్షత వహించారు. హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడారు. మండల కార్యదర్శి శ్రీ వి. వి. బి. కృష్ణరావు నివేదిక చదివారు. జిల్లాబోర్డు విద్యాశాఖాధికారి శ్రీ యస్. సి. పంతులు కూడా మాట్లాడారు.

హైదరాబాదులో ఆడే మైసూరు జట్టు

కెప్టెన్‌గా బి. సి. అల్వా

బెంగుళూరు, డిసెంబరు 9: ఈ నెల 20, 21, 22 తేదీలలో మైసూరు నగరంలో జరిగే రంజీట్రాఫీ టూర్నమెంటులో హైదరాబాదుజట్టుతో ఆడే మైసూరుజట్టుకు బి. సి. అల్వా కెప్టెన్‌గా ఉంటారు.

మైసూరు జట్టులో ఈ క్రిందివారుంటారు: బి. సి. అల్వా, టి. డి. కృష్ణ (వైస్ కెప్టెన్), యల్. టి. సుబ్బు, జి. కస్తూరింగన్, ఎ. యస్. కృష్ణస్వామి, యస్. వాజరత్, యం. సూర్యనారాయణ, యస్. ఎ. రంగరాజ్, కె. వాసుదేవమూర్తి, జి. విఠల్‌దాస్. యస్. జి. రాయణి (వికెట్ కీపర్), బి. వై. అల్వా, యస్. కృష్ణమూర్తి, రాజశుడు, గోపాలపాయ్, వంజీరు.

జి విఠల్‌దాస్, బి. వై. అల్వా ఇంటర్ అసోసియేషన్ జూనియర్ పోటీలలో ప్రముఖస్థానం వహించారు. ఈ జట్టులో యస్. కృష్ణమూర్తి, రాజశుడు, వంజీరు (కొత్తవారు) క్రిందటిరాత్రిపోటీలలో గోపాలపాయ్ ప్రముఖ పాత్రం వహించారు. పోటీ జరిగే రోజున జట్టు ఎన్నికలో తుది నిర్ణయం జరుగుతుంది.

హైదరాబాదు జట్టుకు కులాం అహమ్మద్ నాయకత్వం వహించవచ్చునని తెలుస్తోంది.

అంతరాష్ట్ర బాడ్మింటన్: ఫైనల్స్‌లో బొంబై గెలుపు

గౌహతి, డిసెంబరు 9: అంతరాష్ట్ర బాడ్మింటన్ ఫైనల్స్‌లో ఉత్తరప్రదేశ్‌ను బొంబాయి జట్టు 8-1 ఆటలలో ఓడించింది. క్రిందటి సంవత్సరం ఈ ఛాంపియన్‌షిప్‌ను ఉత్తర ప్రదేశ్ కులభించింది.

పాఠశాలల క్రికెట్

కలకత్తా, డిసెంబరు 8: అఖిలభారత అంతర పాఠశాలల క్రికెట్ టూర్నమెంటులో రూర్కు, కేంద్ర మండలాలు పోటీ నేడు ఇక్కడ ప్రారంభమైనది. కేంద్ర మండలం జట్టు మొదటి ఇన్నింగ్సులో 94 పరుగులకు అవుటు అయినది.

బ్రిస్బేన్ టెస్టులో ఆస్ట్రేలియా విజయం

8 వికెట్ల తేడాతో

బ్రిస్బేన్, డిసెంబరు 10: ఇక్కడ జరుగుతున్న టెస్టు పోటీలో ఇంగ్లండుజట్టును ఆస్ట్రేలియా నేడు 8 వికెట్లతో ఓడించింది. 6 రోజుల ఆటలోను ఆస్ట్రేలియాకు ఇంకా ఒకరోజు వ్యవధి కూడా ఉంది.

స్కోరు వివరాలు:—ఇంగ్లండ్, 184, 198. ఆస్ట్రేలియా, 186, 2 వి. 147.

రైల్వేలక్రికెట్ జట్టు

న్యూఢిల్లీ డిసెంబరు 8: రన్‌జీట్రోఫీ పోటీలలో పాలొనే రైల్వేల క్రికెట్ జట్టుకు లాలా అమరనాథ్ నాయకత్వం వహిస్తారని నేడు ఇక్కడ ప్రకటించారు.

ఈదిగువ పేర్కొన్న ఆటగాళ్ళలో నుంచి రైల్వేజట్టును ఎన్నుకొంటారు. లాలా అమరనాథ్ (కాపెన్), జారీ కంట్రాక్టర్, శివాజీరావ్, దీపబందు పటౌడీ ఘాడ్కర్, వి. వి. వి బాల్కర్, అవినాశ్ దేశాయ్, దేవాడ్కర్, విలియమ్ ఘోష్, సుదన్ మెహరా, దండ్రదాన్, జె. బి. ఘోట్ జగదీశ్ లాల్, వి. దండా వి. శ్రీధర్ కాంతి ఘోషాల్, ఎమ్. కొహాన్.

రైల్వేజట్టుకు తూర్పు పంజాబ్ జట్టుకు డిసెంబరు 19,20,21 తేదీలలో జలంధర్ లో పోటీ జరుగుతుంది.

శాసన సభ్యులపట్టు ఉద్యోగి పదవర్తన

శాసనసభలో తీర్మానం

హైదరాబాదు, డిసెంబరు 9:— శాసన సభ్యులు గా తమకుల హక్కులను కాపాడవలసి, ప్రజలదృష్టిలో తమను తక్కువపరిచేటు భిన్నాదులం పట్టకుండా వ్యవహరించారని శ్రీమతి వాకాటి రంగారావు, శాసనసభలో ప్రతిపాదించిన తీర్మానాన్ని హక్కుల సంఘం పరిశీలనకు సభాపతి (శ్రీ కాళేశ్వరరావు ఇవాళ్ల పంపించారు. తన విధేయక పరంగా కరద బాధితులకు జరిగిన పనాయ కార్యక్రమాలను గురించి తమను చేసిన ఒక ప్రకటనను ప్రచురించినందుకు పాత్రిక విలేఖరులను భిన్నాదులం పట్టకుండా కాపాడవలసిందని, తీర్మానంలో ఆమె ఆశ పించారు.

తీర్మానంలో పేర్కొనిన పదితిలో అధికారులు వ్యవహరించారనీ, ఈ తీర్మానాన్ని హక్కుల సంఘం పరిశీలనకు పంపించాలనీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య అన్నారు.

తీర్మానంపై పోటీ తీసుకోవలసిన పనిలేదనీ, తీర్మానాన్ని హక్కుల సంఘం విచారణకు పంపిస్తున్నామనీ సభాపతి చెప్పారు.

రాష్ట్రంలో విద్యార్థి సైనిక దళ వార్షికోత్సవాలు

విన్యాసాలు: ఆటల పోటీల నిర్వహణ

కాకినాడ, డిసెంబరు 9: రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో 7 వ తేదీన విద్యార్థి సైనికదళ దినమనార్థకోత్సవాలు జరిగాయి. అధికారులు ఈ ఉత్సవాలలో పాల్గొని, విద్యా సైనిక విన్యాసాలు తిలకించి, సైనిక వందనం స్వీకరించారు. వేలాది ప్రజలు ఉత్సవ కార్యక్రమాలకు హాజరయ్యారు.

ఈ పట్టణంలో జిల్లాకలెక్టరు శ్రీ ఎ. ప్రతాపరెడ్డి విద్యార్థి సైనికుల విన్యాసాలు తిలకించి, సైనిక వందనం స్వీకరించారు. మధ్యాహ్నం ఆటల పోటీలు ఏర్పాటయ్యాయి. శ్రీమతి కుసుమ ప్రతాపరెడ్డి బహుమతులు పంచిపెట్టారు. లెఫ్టినెంట్ కె. సుందరాచారి విద్యార్థి సైనికదళం ఆశయాలను వివరించారు. జిల్లా కలెక్టరు తమ ప్రసంగంలో విద్యార్థి సైనికులు జరిపిన కృషిని మెచ్చుకున్నారు. దాదాపు 3000 మంది ప్రజలు కార్యక్రమాలను తిలకించారు. కెప్టెన్ అమలోక్ సింగ్ వందన సమర్పణం చేశారు. రాత్రి విందు జరిగింది.

చిత్తూరు

బహుళార్థసాధకోన్నత పాఠశాల ఆటల మైదానంలో జిల్లా జడ్ శ్రీరామ్ లాల్ కిషన్ ఆధ్వర్యాన ఉత్సవం జరిగింది. పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థి సైనికులు ఆటల పోటీలలో పాల్గొన్నారు. గెలుపొందినవారికి, పురపాలకసంఘ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి రత్నాబాయమ్మ బహుమతులు పంచిపెట్టారు. బంగారీ జమీందారు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎ. రామానుజాచార్యులు వందన సమర్పణం చేశారు.

భీమవరం

డబ్ల్యూ. జి. వి. కళాశాల ఆటల మైదానంలో విద్యార్థి సైనికులు విన్యాసాలు ప్రదర్శించారు. వీరిలో దాదాపు 100 బాలికలు కూడా ఉన్నారు. నరసాపురం అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. రంగయ్యనాయుడు సైనిక వందనం స్వీకరించారు. విద్యార్థి సైనిక దళాధికారి శ్రీ కె. వెంకటపతిరాజు. తమ క్రింది అధికారులను శ్రీ నాయుడు పరిచయం చేశారు. కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ ఇ. లక్ష్మీనారాయణ అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ రంగయ్యనాయుడు వ్యాయామక్రీడల పల్లకీగే బహుమానాన్ని తెల్పారు. ప్రధాని శ్రీ పెమ్మా, ఇతర ప్రముఖులు పంపిన సందేశాలను సభలో వినిపించారు. రాత్రి విద్యార్థిసైనికులు నాటికను ప్రదర్శించారు.

నిడుదవోలు

పి. వి. ఎన్. కళాశాల ఆటల మైదానంలో విద్యార్థిసైనికులు ప్రదర్శించిన విన్యాసాలను కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ జి. సుబ్బరామయ్య తిలకించి, సైనిక వందనం స్వీకరించారు. సెకండ్ లెఫ్టినెంట్ పురుషోత్తం ప్రముఖులు పంపిన సందేశాలను చదివారు. తిరుపరి జరిగిన పథక పాన్నారు, నిడుదవోలు గ్రామానికు చెందిన పెదలు పలువురు హాజరయారు. శ్రీ సుబ్బరామయ్య సభకు అధ్యక్షతవహించారు, విద్యార్థి సైనికులు క్రమశిక్షణను అలవరచుకుని దళసంఘటనకు కృషి చెయ్యాలని హితవు చెప్పారు. సభానంతరం విద్యార్థి సైనికులు ఆటలపోటీలలో పాల్గొన్నారు. గెలుపొందినవారి కి బహుమతులు లభించాయి. శ్రీ పురుషోత్తం వందన సమర్పణం చేశారు.

చీరాల

వి. ఆర్. ఎస్. కళాశాల మైదానంలో వివిధ పాఠశాలలకు, కళాశాలకు చెందిన విద్యార్థిసైనికులు విన్యాసాలు ప్రదర్శించారు. కళాశాల ప్రధానాధ్యాపకుడు డా॥ టి. రామారావు సైనిక వందనం స్వీకరించారు. విద్యార్థి సైనికదళాధికారి లెఫ్టినెంట్ ఎ. పవాని డా॥ రామారావుకు స్వాగతం చెప్పారు. సైనికవిన్యాసాలు లెఫ్టినెంట్ ఎ. వి. హనుమంతరావు ఆధ్వర్యాన జరిగాయి. డా॥ రామారావు తమ ప్రసంగంలో క్రమశిక్షణ ప్రాముఖ్యాన్ని విద్యార్థి సైనికదళం ఆవశ్యకతను వివరించారు. అతిథులకు తేనీటివిందు జరిగింది.

రేపల్లె

పట్టణంలోని రెండు పాఠశాలలకు చెందిన విద్యార్థిసైనికులు పురవీధులలో ఊరేగారు. సాయంత్రం ఆదివపుజేలా మునసబు శ్రీ జి. వెంకట్రావు విద్యార్థి సైనికులు సమర్పించిన సైనిక వందనం స్వీకరించారు. ప్రముఖులు పంపిన సందేశాలను విద్యార్థి సైనిక దళాధికారి శ్రీ డి. వెంకటేశ్వరు వినిపించారు. క్రీయులు జి విజయరామయ్య, నేతి వెంకటరమణ, జి. రామనాథం, మండలి సుబ్రహ్మణ్యం ప్రసంగించారు. వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి డా॥ పి. సి. నరసింహం బహుమతులు పంచిపెట్టారు. పురపాలకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ గొపాల కృష్ణమూర్తి వందనసమర్పణం చేశారు.

బళ్లారి

విద్యార్థి సైనికులు ప్రదర్శించిన విన్యాసాలను డిప్యూటీ కమీషనర్ శ్రీ ఎస్. రామనాథన్ తిలకించి, వారు సమర్పించిన సైనికవందనం స్వీకరించారు. తరువాత జరిగిన వ్యాయామక్రీడల పోటీలలో గెలుపొందినవారికి ఆయన బహుమతులు పంచిపెట్టి, విద్యార్థులు క్రమశిక్షణను అలవరచుకోవలసిన ఆవశ్యకతను వివరించారు.

గుంటూరు ఆగ్రహారంలోని శ్రీకన్యకాపరమేశ్వరీ సత్రంలో సాయిబాబా భజనమండలి దళమనార్థకోత్సవాలు డిసెంబరు 21 నుంచి 27 వరకూ జరుగుతాయి.

ఆకాశవాణి

శుక్రవారం, డిసెంబరు 12

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటరు)

ఉ॥ 6-30 సుప్రభాత 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తి కిరంజని 7 బి పలె 8-15 హిం వా. 8-30 భజన్.

మ॥ 12-30 బి పలె 1 శ్రీ సంసారి (హిందీ) 1-30 మీరాపన్సే 1-50 బి పలె 2-10 ఉ. వా, 2.20 పాఠశాలలకు (ఉర్దూ) 2-50 తిజా 3 బి పలె

సా॥ 6 సాయిక ప్రకటనలు 6.05 బి పలె 6-15 బి శోదకార్యక్రమం (ఉర్దూ) 6-45 సుగమ సంగీత 7 బి పలె 7-15 గాంధీదర్బ (హిందీ) 7-80 బి పలె 9-15 ఉ. వా, 9-30 ఆంగ్ల ప్రసంగం. డా॥ జకీర్ హుస్సేన్ (ఢిల్లీ నుంచి రిలే) 10 30 వాతావరణ సూచన ప్రసారసమా పి.

హైదరాబాద్ బి)

(42.02. మీటరు)

ఉ॥ 6-30 ఎ పలె, 7 తె. వా॥ 7-15 ఎం. సీతారామరాజాచారి, 7.40 గాంధీ దర్బ, 8 ఆం. వా॥ 8-15 ఎ పలె.

(80.86 మీటర్లు)

మ॥ 12-30 వి. ఎస్. లక్ష్మీనారాయణి, 1. ఎం సీతారామరాజాచారి, 1-30 ఎ పలె, 1-50 తె. వా॥ 2 విరాగ, 2.20 కర్ణాటక గాత్ర సంగీతం, 2-50 ఎ పలె, 8 శాస్త్రీయ పాఠశాలలకు (విజయవాడనుంచి రిలే), 8-30 విరామ సంగీతం, 8-45 ఉన్నత పాఠశాలలకు, 4 15 వాతావరణ సూచన.

(60.14 మీటరు)

సా॥ 6 ఎ పలె. 6-05 ప్రాంతీయ వా॥ 6 15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 కర్ణాటక సంగీతం. 9 ఆం. వా॥ 9 15 దళాంశం: రూపకం 9 30 ఎ పలె, 10 30 వాతావరణ సూచన, ప్రసార సమా పి.

విజయవాడ

(857.1 మీటరు)

ఉ॥ 6-30 సుప్రభాత ఉదయం 6-35 ప్రసార తిరంగిణి 6.40 భక్తి కిరంజని 7 తె. వా 7-15 ఎం. సీతారామరాజాచారి (హైదరాబాదునుంచి రిలే) 7-40 గాంధీ దర్బ (హైదరాబాదు నుంచి రిలే) 8 ఆం. వా 8-15 హిం. వా.

మ॥ 1 ఎస్. శ్రీరామమూర్తి 1-30 వాద్యసంగీత 1-40 హిందీ వా 1-50 తె. వా 2 ప్రసారసమా పి. 3 శాస్త్రీయ పాఠశాలలకు 3.30 ఎం. శ్రీరామమూర్తి 3-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుంచి రిలే) 4-15 వాతావరణ సూచన.

సా॥ 6 సాయిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎం. కె పాలిత అమ్మాళి : గోటు వాద్యం (తిరుచ్చినుంచి రిలే) 9 ఆం. వా 9-15 దళాంశం: రూపకం (హైదరాబాదు నుంచి రిలే) 9.30 ఆంగ్ల ప్రసంగము (ఢిల్లీనుంచి రిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమా పి.

మద్రాస్ (ఎ)

(819.1 మీటరు)

ఉ॥ 7తుదిప్పాడిల్ బళి 7.10 కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 శ. వా 7-30 ఎ. పి. నయినార్ స్వామి : జాదస్వరం (తిరుచ్చినుంచిరిలే).

మ॥ 12.30 మధ్యమిక పాఠశాలలకు (తమిళం). 1 తూదరి విరిప్పి 1-30 గీతమంజరి 1-40 హిం వా. 1 50 శాస్త్రీయ సంగీతం 2 శ. వా. 2.10 ఉన్నత పాఠశాలలకు (తమిళం) 2-40 వాతావరణ సూచన.

సా॥ 5-30 వేణువు కొంచెరి 5-45 గాంధీ దర్బ (తమిళం) 6 భజన 6-05 ప్రాంతీయ వా. (తమిళం)6-15 గ్రామస్థులకు (తమిళం) 7-15 శ. వా. 7.30 ఎం. కె. పాలిత అమ్మాళి : గోటు వాద్యం (తిరుచ్చినుంచి రిలే) 9 ఆకాశవాణి వాద్యగోష్ఠి, 9 15 ఆకాశవాణి రికార్డులు 9-30 ఆంగ్ల ప్రసంగం (ఢిల్లీ నుంచి రిలే) 10.30 ప్రసారసమా పి.

మద్రాసు-(బి)

(211.8, 41.32 మీటర్లు)

ఉ॥ 7 తెలుగు వా. 7-15 వాద్య సంగీతం 7.30 ఎ పలె 8 ఆం. వా.

(211.8, 31.28 మీటరు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమం (తమిళం) 12 30 ఎ పలె 1 కదంబం 1.30 ఆం. వా. 1 40 చిత్ర గానం 1-50 తె. వా. 2 ఆకాశవాణి రికార్డులు 2-10 ఎ పలె.

(211.8, 60.98 మీటరు)

సా॥ 5.30 పాశ్చాత్యసంగీతం 5 50 సాయిక ప్రకటనలు 6 ఆం. వా. 6-05 ఎ పలె 6-15 బి. ఎస్. రంగస్వామి: వీణ 7 తె. వా. 7-1 కదంబం 7.30 ఎ పలె 9 ఆం. వా. 9-15 ఆంగ్ల ప్రసంగము 9-25 విరామ సంగీతం 9-30 తమిళ ప్రసంగం 9.40 ఇళైవిరుందు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమా పి.

మారెట్ ధరలు

శాకతైలాల ఎగుమతికి విశాఖలో గిడ్డంగి నిర్మాణం

కేంద్రానికి నూనెవిత్తుల సంఘం సిఫార్సు

దండీఘర్, డిసెంబరు 9: నూనె ఎగుమతి నిమిత్తం విశాఖపట్టణం, కలకత్తాలలో గిడ్డంగులను నిర్మించాలని భారతీయ పశుత్వానికి నూనెగింజల కేంద్రసంఘం నియమించిన మార్కెటింగు ఉపసంఘం సిఫార్సు చేసింది. రైల్వేలలో నూనెగింజల రవాణాకు అధిక ప్రాముఖ్యం ఇవ్వాలనికూడా వీరు తెలిపారు.

తిరుగుసుండి నూనెతీసే ఆకర్షాలను పరిశీలించేందుకు పలువురు పథ్యులతో ఒక సంఘాన్ని ఈ ఉపసంఘం నియమించింది.

ప్రత్తి వినియోగం తగ్గుదల

బొంబాయి, డిసెంబరు 9: ఆగస్టు 31 వ తేదీతో అంతమైన ప్రతి సంవత్సరాలలో భారతదేశంలోని వస్త్రాల మిలులు గత సంవత్సరంకన్నా రెండు లక్షల బేళ్ళు తక్కువగా ప్రతిఉపయోగించాయి. గత సంవత్సరం 46,47,765 బేళ్ళు ఉపయోగించగా ఈ సంవత్సరం 44,26,688 బేళ్ళు ఉపయోగించారు.

బొంబాయి మార్కెట్ ముగింపు ధరలు

ఫార్వర్డ్ కాండీ ప్రారంభం రు 193-8-0; ముగింపు రు 193-12-0. కొత్తకాండీ రు 194-11-0, స్పాట్ 192-13-0.

ఇరవై బార్న్స్ వరకు వచ్చింది. 15 బార్న్స్ అమ్మకమైంది.

ఫార్వర్డ్ బంగారం ప్రారంభం రు 113-10-0; ముగింపు రు 113-10.0 కొత్తబంగారం రు 114-1-0; స్పాట్ రు 113-11-0.

మూడు వేల తులాల వరకు వచ్చింది; రెండు వేల తులాలు విక్రయమైంది.

ప్రతి ఫ్యూచర్స్: మొగలాయ్ జరీలా మార్చి 626.75, హైలో 630.75, 626.75.

స్పాట్ కాటన్: బెంగాల్ దేశీ 610/700; ఉ. ప్రా 665/690;

నూనెగింజల ఫ్యూచర్స్: ఆముదాలు మే 142 75; హైలో 144; 142.75 వేరుశనగపప్పు జనవరి 163 87, హైలో 164.87, 163 25; అవిసె విత్తులు మే 81.81, హైలో 81.50, 81.81; ప్రతి విత్తులు ఫిబ్రవరి 116.75; హైలో 119; 116 75

వేరుశనగ కోల్ రెడీ 82/10, డిశెంబర 82.11; ఫిబ్రవరి 88/-; నిజాం రెడీ 82/14; కోరమాండల్ రెడీ 83/8 క్వాలిటీ రెడీ 83/8; అవిసె విత్తులు రెడీ 86/8 ఫిబ్రవరి 82/2; స్మాల్ రెడీ 85/-; ఆముదాలు మద్రాసు రెడీ 28/8 కోల్ రెడీ 27/8; కరీవిత్తులు రెడీ 20/8 వేరుశనగ నూనె రెడీ 17/10; డిశెం 17/7, జన 17/8, ఫిబ్ర 17/9; అవిసె నూనె రెడీ 19/7; ఆముదం ఫస్ట్ ప్రెషర్ రెడీ 16/12.

చక్కెర రెడీ 108/119; పాదరసం రెడీ 3401.

లోహాలు: రాగి-; సీసం 92; తుత్తునాగం 97; తగరం 158; నల్ల మిరియం రెడీ 68, డిశెం 470, జన 29/12.

నూలు: అరీ సిల్క్ నూలు రెడీ 150డి; ఇటలీ 5/6, 150డి; జపాన్ 5/7 120 డి; జపాన్ 4/11.

మద్రాసు

వెండి బంగారం ధరలు

మద్రాసు, డిసెంబరు 10:

పసిడి (చిల్లరధర)	రు. 75.00
పెట్టా బంగారం (తులం)	115.50
యూపా బంగారం	రు. 118 25
వెండి దిమ్మలు రెడి (100రు.)	196.50
వెండి చిల్లరధర (తులం)	2.00

వేరుసెనగనూనె

(500 పౌనుల బారు వి 1 కి)

మద్రాసు గిడంగివద్ద చిల్లరగా ఎక్స్ పెల్లర్ 8% యస్. యస్. ఎ. రెడీ రూ 307

(బారుకు 1 కి రూ 25 ఎక్స్ పెల్లర్ పన్ను అమ్మకాల పన్నుతో సహా)

వేరుసెనగపప్పు

(581 పౌనుల బారుకు 1-కి)

(ఎండికాలపు వేరుశెనగ పంట)

కొత్తపంట రు 150

కొబ్బరినూనె

(87½ పౌనుల డబ్బా 1-కి)

క్వెలన్ యం. యస్. రూ 42.00

ఆకోసీ రూ 41.25

రాజా రూ 41.25

(అమ్మకంపన్ను అదనం)

ఆముదం

500 పౌ॥

తిరుపత్తూరు 820.00

చక్కెర

(2 పౌం)

ఉయ్యూరు 108.50

న్యూయార్క్ దూది

మార్చి వాయిదా ధరలు

న్యూయార్క్, డిసెంబరు 9

న్యూయార్క్ కాటన్ మార్కెట్ ధరలు నేడు విధంగా ఉన్నవి.

నేటి ప్రారంభి ధర	34.95
ముగింపు ధర	35.02

హైదరాబాదు ధరలు

హైదరాబాదు, డిసెంబరు 10: నేడు ఆహార వ్యవసాయ మార్కెట్ యార్డులో అమ్మకాలు జరుగలేదు.

'బియ్యం ధర అరికట్టాలి'

కావలిపంచాయతీ తీర్మానం

కావలి, డిశెంబరు 7: ఈ పూర్వాలో బియ్యంధర రోజు రోజుకూ పెరుగుతున్నందున జనులలో అలజడి హెచ్చుతున్నదనీ, కనుక ప్రభుత్వం వెంటనే ధరలు పెరగకుండా తగు చర్యలు తీసుకోవాలనీ పంచాయతీబోర్డు తీర్మానించింది. ఈ తీర్మానాన్ని జిల్లా కలెక్టరుకు పంపించారు. (స్వ. వి)

భూదానోద్యమం బిల్లు

పరిశీలక సంఘానికి నివేదన

హైదరాబాదు, డిసెంబరు 9: భూదాన గ్రామదానోద్యమం బిల్లును హైదరాబాదు కనుకాల పరిశీలనానికి సవరణబిల్లునూ ఉభయ సభల సంయుక్త పరిశీలక సంఘాలకు నివేదించాలని శాసనసభ చేసిన తీర్మానాన్ని శాసన మండలి ఇవాళ్ళ ఆమోదించింది. ఈ సంయుక్త పరిశీలక సంఘంలో 15 గురు శాసన సభ్యులూ, అయిదుగురు శాసన మండలి సభ్యులూ ఉంటారు.

భూదానోద్యమం చరిత్రను శాసన మండలిలో రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు వివరించారు.

హైదరాబాదు కనుకాల స్థిరీకరణ చట్టాన్ని ఆంధ్రప్రాంతానికి విస్తరించే బిల్లును ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. దీనివల్ల చిన్న చిన్న రైతులకు అపకారం జరుగుతుందే